# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 142 | హైదరాబాద్ | శనివారం 22-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

జీ20 సమ్మిట్‌పై మాటల యుద్ధం..
దక్షిణాఫ్రికా ప్రకటనను ఖండించిన అమెరికా

## నేటి భారతం

- పరిపాలన అంటే అధికారాన్ని వినియోగించడం కాదు; బాధ్యతను నిలబెట్టడం..
- జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ..ప్రభుత్వానికి గుండె చప్పుడు లాంటిది..
- ఆ చప్పుడు నిర్దిష్టంగా వున్నప్పుడు రాష్ట్ర అభివృద్ధి వేగం పెరుగుతుంది.
- పారదర్శకత ఉన్న చోట అవినీతి నిలవదు.. బాధ్యత ఉన్న చోట తప్పిదం పునరావృతం కాదు.
- సమర్థ పరిపాలన అంటే ప్రతీ ఫైల్ వేగంగా కదలడం మాత్రమే కాదు, ప్రజల విశ్వాసం గెలవడం కూడా.
- నియమాలు కఠినంగా ఉంటే అవినీతి బలహీనమవుతుంది.. నిర్ణయాలు న్యాయంగా ఉంటే ప్రజాస్వామ్యం బలపడుతుంది.
- జీఏడీ అంటే కాగితాల కదలిక కాదు.. మంచి పాలనకు మార్గదర్శకత్వం.
- పరిపాలనలో నైతికత ఉంటే పాలనకు గౌరవం వస్తుంది.. గౌరవం ఉన్న చోట అభ్యున్నతి సహజంగానే నెలకొంటుంది..

– కేసారం పెంటారెడ్డి..
సామాజిక, రాజకీయ విశ్లేషకులు..

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ

- 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ
- పోలీసు శాఖలో ప్రధాన విభాగాలకు కొత్త సారథుల నియామకం
- చౌహాన్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ బాధ్యతలు



11లో



11లో

## తేజస్ యుద్ధ విమానం క్రాష్..
## పైలట్ మృతి చెందినట్టు ప్రకటించిన ఐఏఎఫ్

- దుబాయ్ ఎయిర్ షోలో కుప్పకూలిన తేజస్ యుద్ధ విమానం
- ప్రదర్శన ఇస్తుండగా జరిగిన ప్రమాదంలో పైలట్ మృతి
- ఘటనను అధికారికంగా ధ్రువీకరించిన భారత వాయుసేన
- ప్రమాద కారణాలపై విచారణకు ఆదేశం
- తేజస్ విమానానికి ఇది రెండో ప్రమాదం



11లో

## పసిడి ధర కిందికి..
### ఒక్కరోజే రూ.1000కి పైగా పతనం

- అమెరికా ఉద్యోగ గణాంకాలతో తగ్గిన పసిడి ధర
- ఎంసీఎక్స్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.1,067 తగ్గుదల
- వెండి ఫ్యూచర్స్ ధర కిలోకు రూ. 3,349 పతనం
- ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై తగ్గిన అంచనాలే ప్రధాన కారణం

## సీఎం రేవంత్ రెడ్డికి నన్ను అరెస్ట్ చేసే ధైర్యం లేదు

- ఈ-కార్ రేసు కేసులో లై డిటెక్టర్ టెస్టుకు తాను సిద్ధమన్న కేటీఆర్
- కడియంను కాపాడేందుకే దానం నాగేందర్ తో రాజీనామా చేయించే ప్రయత్నం అని ఆరోపణ
- అనర్హత వేటు తప్పించుకునేందుకే ప్రభుత్వం ఎత్తుగడ అని విమర్శలు
- ముందు జీహెచ్ఎంసీ ఎన్నికలు, తర్వాతే ఉపఎన్నికలు అని జోస్యం



11లో

## వెంటాడుతున్న వైఫల్యాలు..





12లో

జనరల్ అడ్మినిస్ట్రేషన్ అంటే జీఏడీ ఈ శాఖ అత్యంత కీలకమైన శాఖ..అడ్మినిస్ట్రేషన్ అంటే పరిపాలన, నిర్వహణ ముఖ్యమైన అంశాలుగా చెప్పవచ్చు.. ప్రభుత్వానికి సంబంధించిన ఏ ఫైల్ అయినా ముందుగా జీఏడీకి వెళ్లాల్సిందే.. ఇక్కడ అప్రూవ్ అయిన తరువాతనే ఏదైనా సాధ్యం అవుతుంది..గవర్నమెంట్ ఆర్డర్స్ కూడా ఈ శాఖనేఅప్రూవ్ చేస్తుంది..రాష్ట్రాభివృద్ధిలోఏఏపథకం,ఎలాకొనసాగించాలి.. దానికి అయ్యే బడ్జెట్ లాంటి కీలకమైన అంశాలు సైతం జీఏడీలోనే డిసైడ్ అవుతాయి.. అంతటి విశిష్టమైన అధికారం ఈ శాఖకు ఉంటుంది.. అయితే ఇలాంటి కీలకమైన శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఆధీనంలోనే ఉంచుకున్నారు.. ఇలా ఎందుకు తన వద్దే ఉంచుకున్నారన్న విషయంపై రక రకాల వాదనలు వినిపిస్తున్నాయి.. ఇతరుల మీద నమ్మకం లేకపోవడం లేదా ఈ శాఖ అధికారాలు దుర్వినియోగం అవుతాయనే జాగ్రత్త కోసమా.. లేక ఇతరులకు అప్పగిస్తే తన ప్రాభల్యం తగ్గుతుందేమోనన్న అనుమానం కూడా కావచ్చని విశ్లేషకులు అంటున్నారు.. ఏది ఏమైనా ముఖ్యమంత్రిగా గురుతర బాధ్యతలు నిర్వహిస్తూ.. ఇలాంటి ముఖ్యమైన శాఖలను కూడా మేనేజ్ చేయడం క్లిష్టమైన ప్రక్రియ అవుతుందనే అభిప్రాయాలు అన్ని వర్గాల నుంచి వ్యక్తం అవుతున్నాయి..





11లో

## మల్లు భట్టివిక్రమార్కను కలిసిన గాయకుడు రాహుల్ సిప్లిగంజ్

- నవంబర్ 27న హరిణ్య రెడ్డితో రాహుల్ సిప్లిగంజ్ వివాహం

## అధికారులకు భారీ టార్గెట్ నిర్దేశించిన సీఎం చంద్రబాబు

- రానున్న మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం
- ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాల నిర్వహణ
- వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్లను సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశం
- ముస్లిం మైనార్టీలకు అదనంగా రూ. 50 వేల సాయం
- ఎన్టీఆర్ హౌసింగ్ పెండింగ్ బిల్లులపై కేంద్రంతో చర్చించాలని సూచన



11లో

భారతశక్తి
VOICE OF INDIA

# మాకు లక్ష్మణరేఖ ఉంది...

రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో గవర్నర్లకు, రాష్ట్రపతికి న్యాయస్థానం కాలపరిమితిని నిర్దేశించలేదని సుప్రీం కోర్టు తెలిపింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలకు జవాబిస్తూ.. పెండింగ్ బిల్లుల ఆమోదంపై గడువు విధించడం రాజ్యాంగానికి తగదని కోర్టు స్పష్టం చేసింది. అయితే ఈ తీర్పు ద్వారా గవర్నర్‌కు అపరిమిత అధికారం లభించలేదని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణ అధికారం ఉన్నప్పటికీ.. కారణం చెప్పకుండా బిల్లులను శాసనసభకు తిరిగి పంపడం కుదరదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఆర్టికల్ 143 కింద పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ పై సుప్రీంకోర్టు స్పందిస్తూ బిల్లులపై నిర్ణయం తీసుకునేందుకు రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టు ఎటువంటి కాలపరిమితిని నిర్ణయించలేదని తెలిపింది. గవర్నర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేశారని పేర్కొంటూ సుప్రీంకోర్టు బిల్లును ఆమోదించలేదని కూడా కోర్టు పేర్కొంది. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ పై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, ఆర్టికల్ 200/201 ప్రకారం బిల్లుపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్, రాష్ట్రపతికి కోర్టు కాలపరిమితిని నిర్ణయించలేమని కోర్టు తెలిపింది. బిల్లుపై నిర్ణయం తీసుకునేందుకు వారిని కాలపరిమితిలో బంధించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్ బిల్లును ఆమోదించవచ్చు, అసెంబ్లీకి తిరిగి పంపవచ్చు లేదా రాష్ట్రపతికి పంపవచ్చు, అయితే అసెంబ్లీ ఏదైనా బిల్లును తిరిగి పంపితే, గవర్నర్ దానిని ఆమోదించాల్సి ఉంటుందని కోర్టు తెలిపింది.బిల్లులకు ఆమోదం తెలిపేటప్పుడు రాష్ట్రపతి లేదా రాష్ట్ర గవర్నర్లు నిర్ణీత సమయాలను పాటించాలని బలవంతం చేయరాదని సుప్రీంకోర్టు బుధవారం ఒక ముఖ్యమైన తీర్పు ఇచ్చింది. వారి చర్యలు "న్యాయబద్ధమైనవి" కాదని, బిల్లు చట్టంగా రూపొందించిన తర్వాత మాత్రమే న్యాయ సమీక్ష ప్రారంభించవచ్చని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసిందిఆర్టికల్స్ 200 ,201 ప్రకారం కోర్టులు కాలపరిమితితో కూడిన చర్యను నిర్దేశించవచ్చా లేదా అనే దానిపై స్పష్టత కోరుతూ రాష్ట్రపతి సూచనకు ప్రతిస్పందిస్తూ, అటువంటి గడువులను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం అభిప్రాయపడింది. చట్టాన్ని నిర్వహించేటప్పుడు రాజ్యాంగ అధికారులు నిర్ణీత వ్యవధిలో చర్య తీసుకోవాలని న్యాయపరంగా బలవంతం చేయవచ్చనే భావనను ఈ తీర్పు సమర్థవంతంగా పక్కన పెడుతుంది.న్యాయ పరిశీలన పరిమితులను వివరిస్తూనే, కోర్టు నిష్క్రియాత్మకతకు వ్యతిరేకంగా బలమైన హెచ్చరిక జారీ చేసింది. గవర్నర్ నిర్ణయం యోగ్యతలను పరిశీలించలేకపోయినా, "బిల్లులను నిరవధికంగా నిలిపివేయడం, విధానపరమైన ప్రతిష్టంభనలను సృష్టించడం రాజ్యాంగానికి విరుద్ధం" అని అది నొక్కి చెప్పింది.భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవై, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్ నాథ్, పిఎస్ నరసింహ, ఎఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం పది రోజుల పాటు విచారించింది. సెప్టెంబర్ 11న కోర్టు తన అభిప్రాయాన్ని రిజర్వ్ చేసింది.తమిళనాడు గవర్నర్ కేసులో ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు కారణంగా ప్రెసిడెన్షియన్ రిఫరెన్స్ వివాదం మేలో వెలుగులోకి వచ్చింది. ఈ తీర్పు ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్లు నిర్ణయం తీసుకోవడానికి కాలపరిమితిని నిర్దేశించింది. ఇప్పుడు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు అధికారిక మార్గదర్శకత్వాన్ని అందించనుంది. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించి పంపిన 11 బిల్లుల్ని అక్కడి గవర్నర్ బీఎన్ రవి ఆమోదించకుండా పక్కనబెట్టేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అలాగే పంజాబ్, కేరళ గవర్నర్లు కూడా తమ అసెంబ్లీలు పంపిన బిల్లుల్ని ఆమోదించలేదు. వీటిపై దాఖలైన పిటిషన్లపై స్పందించిన సుప్రీంకోర్టు.. రాష్ట్రపతి, గవర్నర్లు మూడు నెలల్లో బిల్లుల్ని ఆమోదించి పంపాల్సిందేనని, లేకపోతే ఆటోమేటిగ్గా అవి ఆమోదం పొందినట్లేనని కీలక తీర్పు ఇచ్చింది. అప్పటికే తమిళనాడు గవర్నర్ పెండింగ్ లో పెట్టిన 11 బిల్లుల్ని ఆటోమేటిగ్గా అమోదిస్తూ ఆదేశాలు కూడా ఇచ్చింది.దీనిపై ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సుప్రీంకోర్టు వివరణ కోరారు. రాజ్యాంగంలో ఈ మేరకు ఉన్న నిబంధనల్ని ఓసారి పరిశీలించాలని కోరారు. దీంతో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది.రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదం విషయంలో గడువులు పెట్టలేమని తేల్చిచెప్పేసింది. బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ల సమయపాలనకు కట్టుబడి ఉండలేరని సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు ఇచ్చింది. ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం.. రాష్ట్రపతి లేదా గవర్నర్ల చర్యలు న్యాయబద్ధమైనవి కాదని, బిల్లు చట్టంగా మారినప్పుడే న్యాయ సమీక్షను ప్రారంభించవచ్చని తేల్చేసింది.రాష్ట్రపతి.. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును తనకు సమర్పించినప్పుడు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాల్ని వాడుకుంటూ కేబినెట్ అందించే సాయం, సలహాలకు గవర్నర్ కట్టుబడి ఉంటారా అని అడిగారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 361ని ఆమె ఉదహరించారు. రాజ్యాంగంలోని అధికరణం 143(1) కింద 14 ప్రశ్నలను సుప్రీంకోర్టుకు సంధించి.. న్యాయ సలహా కోరారు. ఏదైనా ప్రజాప్రాముఖ్యం ఉన్న అంశంపై 143(1) ప్రకారం సుప్రీంకోర్టు నుంచి న్యాయసలహా కోరే అధికారం రాష్ట్రపతికి ఉంది. దీంతో ఈ విషయంపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అత్యున్నత న్యాయస్థానం కోరింది. రాష్ట్రాల నుంచి స్పందన స్వీకరించిన సుప్రీంకోర్టు ఇరువైపుల వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసింది. ఈ వివాదం ఇలా ఉండగానే అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ డిగ్రీ కోర్సుల ప్రవేశ బిల్లుపై రాష్ట్రపతి తీసుకున్న నిర్ణయంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయడం ఆసక్తికరంగా మారింది.ఇది రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలు , విధులను నిర్వర్తించడంలో ఏ కోర్టుకు జవాబుదారీగా ఉండరని చెబుతోంది. దీంతో భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇవాళ ఇలా డెడ్ లైన్లు పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని తేల్చేసింది.

# బోర్డర్స్‌లో అడగడుగునా నిఘా

విజయనగరం, నవంబర్ 21

.ఆంధ్రా-ఒడిశా బోర్డర్.. షార్ట్‌కట్‌లో ఏవోబీ. ఈ ప్రాంతంలో మావోయిస్టల కదలికలు..గత చరిత్ర అని ఇంతవరకూ భావించారు ఏపీ పోలీసులు. అయితే వరుసగా రెండు రోజులు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లు.. పోలీసుల ఆలోచనను మార్చేశాయి. దీంతో ఏవోబీలో ఇకపై నో మోర్ గేమ్స్ అంటూ వేట మొదలుపెట్టారు.వరుస ఎన్‌కౌంటర్లు.. మావోయిస్ట్ అగ్రనేతల కదలికలతో యాఃలో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. రెండు రోజుల పాటు జరిగిన ఎదురు కాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా ఆరుగురు మవోయిస్టలు హతం కాగా.. మరునాడు బుధవారం ఉదయం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో టెక్ శంకర్‌తో పాటు మరో ఆరుగురు మావోయిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఏపీలోని వివిధ జిల్లాల్లో తలదాచుకున్న మరో 50 మంది మావోయిస్టులు పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో ఏపీలో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. ఏవోబీని షెల్టర్‌జోన్‌గా మార్చుకోవడానికి మావోయిస్టులప్రయత్నిస్తున్నారని..అందుకోసం ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిని రిక్రూట్‌మెంట్ చేస్తున్నారని పోలీసులు



చెబుతున్నారు.ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు ఏపీలోకి తరలిరావడంతో పోలీసుల నిఘా ఒక్కసారిగా పెరిగింది. ఏవోబీతోపాటు తూర్పు గోదావరి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాల్లో భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లోనూ మావోయిస్టలు ఉన్నారేమోనన్న అనుమానంతో హైఅలర్ట్ ప్రకటించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీవైపు మావోయిస్ట్‌లు చొరబడకుండా పటిష్ట నిఘా వేసినట్టు పోలీస్ అధికారులు చెబుతున్నారు.2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయాలన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదేశాలతో 2024 జనవరి నుంచి దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' మొదలైంది. ఈ క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టలు మరణించారు. 2014లో 126 జిల్లాల్లో మావోయిస్టల ప్రభావం ఉండగా.. 2024 నాటికి 38 జిల్లాలకు తగ్గిపోయింది. ఆ తర్వాత ఏడాదిన్నర వ్యవధిలోనే చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్, నారాయణపూర్, సుక్మా, జార్ఖండ్‌లోని వెస్ట్‌సింగ్ భూమ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలకు మాత్రమే మావోయిస్టు పార్టీ పరిమితమైంది. దీంతో ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకున్న మావోయిస్టులు.. సేఫ్‌జోన్ కోసం పట్టణాలు, నగరాల బాట పట్టారు. ఈ క్రమంలో అలెర్ట్ అయిన ఏపీ పోలీసులు.. మావోయిస్ట్‌లకు బోర్డర్‌లోనే నోఎంట్రీ బోర్డు పెడుతున్నారు

=========================

# జగన్ కు బ్యాడ్ టైమేనా

విజయవాడ, నవంబర్ 21,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై నమోదయిన కేసుల విషయం చివరి దశకు చేరుకున్నట్లే కనిపిస్తుంది. ఇప్పుడు బీజేపీ కూడా జగన్ కు సాయం చేసే పరిస్థితుల్లో కనిపించడం లేదు. ఆంధ్రప్రదేశ్ లో సొంతంగా అధికారంలో రాకపోయినా దానికి టీడీపీ, జనసేన అండగా ఉంది. అందుకే జగన్ ను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టే అవకాశాలున్నాయని అనేక మంది సీనియర్ రాజకీయ విశ్లేషకులు కూడా అభిప్రాయపడుతున్నారు. జగన్ వల్ల బీజేపీకి ప్రత్యక్షంగా ప్రయోజనం ఉండదు. అలాగని ఇప్పటి వరకూ నష్టం లేదు. పరోక్షంగా జగన్ తమకు అన్ని రకాలుగా సహకరిస్తున్నాడు. ఆ ఒక్క కారణంతోనే ఇన్నాళ్లు కేసుల విషయంలో చూసీ చూడనట్లు భారతీయ జనతా పార్టీ వ్యవహరించిందంటున్నారు. ఇప్పటి వరకూ ప్రధాని నరంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆశీస్సులు జగన్ కు పుష్కలంగా ఉన్నాయి. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి ఇన్ని సార్లు వచ్చినా జగన్ ను ఒక్క మాట కూడా మాట్లాడలేదు. జగన కూడా రాష్ట్రంలో తన ప్రత్యర్థి పార్టీలు బీజేపీతో జత కట్టినా బీజేపీని ఒక్క మాట అనడం లేదు. అలాగే కేంద్ర ప్రభుత్వానికి ఏం అవసరమొచ్చినా కమలం పక్కనే నిలబడుతున్నారు. కాంగ్రెస్ తనకు ప్రధాన శత్రువు కావడంతో బీజేపీకి మద్దతు ఇస్తుండవచ్చు. అందుకే ఏ బిల్లు విషయంలోనైనా,రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనైనా జగన్ నేరుగానే మద్దతిచ్చి మోదీ కి ఇష్టమైన వ్యక్తిగా మారాడు. అలాగే బీజేపీ విషయంలో ఒక్క విమర్శ కూడా చేయకుండా జాగ్రత్త



పడుతున్నారు. కానీ బీజేపీ తన వైఖరి మార్చుకోవడానికి అనేక కారణాలుంటాయి. బీజేపీకి కూడా దక్షిణాదిన అందులో ఆంధ్రప్రదేశ్ లో తమ బలం పెంచుకోవడం అవసరం. అది జగన్ వల్ల సాధ్యం కాదు. కూటమితో ఉంటే సీట్ల సంఖ్య పెంచుకోవచ్చు. అధికారంలో ఒక రాష్ట్రంలో ఉన్నామన్న సంతృప్తి పొందవచ్చు. కానీ జగన్ వల్ల రాజకీయ ప్రయోజనం కొన్నింటికే పరిమిమై ఉంటుంది. ఈ విషయం గ్రహించిన బీజేపీ తన పంథాను మార్చుకోవచ్చన్న సూచనలు బలంగా అందుతున్నాయి. తమకు జగన్ కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యమని భావిస్తే జగన్ కు రానున్న కాలంలో కష్టాలు తప్పవన్న సంకేతాలు ఇప్పటికే వస్తున్నాయి. జగన్ నేడు సీబీఐ కోర్టుకు కొన్నేళ్ల తర్వాత హాజరవ్వడాన్ని కూడా ఈ కోణంలోనే చూడాల్సి ఉంటుంది. అందుకే జగన్ కు రానున్నకాలం కష్టకాలమేనని ఖచ్చితంగా చెప్పొచ్చు.

# క్షేత్రస్థాయి సంగతేంటీ... పవన్

విజయవాడ, నవంబర్ 21,

జనసేన పార్టీ సంస్థాగతంగా ఆంధ్రప్రదేశ్ లో బలంగా లేదు. పవన్ కల్యాణ్ క్రేజ్.. ఇమేజ్ మీదనే అది ఆధారపడి ఉంది. అయితే మొన్నటి వరకూ ఒక ఎత్తు. పవన్ కల్యాణ్ ను పవర్ లో ఎవరూ చూడలేదు. అధికారంలో లేనప్పుడు ఉండే క్రేజ్ కంటే అధికారంలో ఉన్నప్పుడు ఉండే ఇమేజ్ కు చాలా తేడా ఉంటుంది. మైండ్ సెట్ లోనూ నాయకుల్లో మార్పు



వస్తుంది. అధికారంలోకి రాకముందు ప్రశ్నించడానికే వచ్చామంటారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించడమే మానేస్తారు.క్షేత్ర స్థాయిలో ఉన్న ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నడుచుకుంటేనే పార్టీ మనుగడ సాధ్యమవుతుంది. ఈ విషయం అనేక రాష్ట్రాల్లో అనేక మంది విషయాల్లో వెల్లడయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.ఉపముఖ్యమంత్రిగా మాత్రం... జనసేన అధినేతగా పవన్ కల్యాణ్ నిజాయితీ పరుడే.ప్రశ్నించే తత్వం ఉన్న నాయకుడే. కానీ ఉప ముఖ్యమంత్రిగా ఆయన నోరు విప్పితే ప్రతిపక్షంపైనే విరుచుకుపడుతున్నారని, అధికార పార్టీ నేతల అరాచకాలను ప్రశ్నించలేకపోతున్నారన్న ఆవేదన, ఆక్రోశం క్యాడర్ లోనూ, కాపు సామాజికవర్గంలోనూ ఉంది. అనేక విషయాల్లో పవన్ కల్యాణ్ మౌనంగా ఉండటం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో జనసేన నేతలను, క్యాడర్ ను ఎమ్మెల్యేలు, మంత్రులు పట్టించుకోకపోవడాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. తాము కష్టపడి పనిచేసిన దానికి ఫలితం లేకుండా పోయిందన్న ఆవేదన, నిరాశ, నిస్పృహలు పార్టీ ముఖ్య కార్యకర్తల్లోనూ, పవన్ వీరాభిమానుల్లోనూ వ్యక్తమవుతున్నాయి.కూటమి పార్టీలు కలసి ఉంటే గెలుస్తామని బిందాస్ గా కూర్చోవడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. గత ఎన్నికల్లో అందరం కలసి పనిచేస్తేనే హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ వచ్చిందని, ఇప్పుడు వందకు పైగా నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన పనిచేసే పరిస్థితులు లేవన్నది పవన్ కల్యాణ్ గుర్తిస్తే మంచిదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు జరిగి రెండేళ్లు కాకముందే ఈ పరిస్థితి ఉంటే రాను రాను ఇది మరింత పెరుగుతుందని, అది పార్టీకి నష్టం చేకూరుతుందని కొందరు పార్టీ అభిమానులు సోషల్ మీడియా వేదిక ద్వారా వార్నింగ్ చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పటికైనా నియోజకవర్గాల్లో క్యాడర్, నేతల విషయంలో సీరియస్ యాక్షన్ కు దిగాల్సిందేనని పట్టుబడుతున్నారు. మరి ఏం జరుగుతందో చూడాలి.

# కేడర్ లో కుమ్ములాటలు

తిరుపతి, నవంబర్ 21

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అమలు చేయడంపై దృష్టి సారిస్తుంటే.. నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్లు కొట్టుకుంటున్నారు. అనేక నియోజకవర్గాల్లో టీడీపీలో గ్రూపులు బయలుదేరాయి. కొత్తగా చేరిన వారికి, పాతగా వచ్చిన వారికి మధ్య గ్యాప్ ఏర్పడింది. ఎన్నికయిన ఎమ్మెల్యేల తప్పిదం కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఎమ్మెల్యేలు తమకు అనుకూలురైన కొందరికే కాంట్రాక్టు పనులతో పాటు నామినేటెడ్ పదవులను ఇస్తుండటంతో ఇక దక్కని వారు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని భావించినా అది సాధ్యం కావడం లేదు. మత్రి నారా లోకేశ్ కు ఈ విషయం చెప్పాలనుకున్నా అందుకు సమయం చిక్కడం లేదు..దీంతో అనేక నియోజకవర్గాల్లో వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. పార్టీ అగ్ర నాయకత్వం తప్పిదం లేకపోయినా స్థానిక నాయకత్వం కారణంగానే ఇటువంటి తప్పిదాలు, విభేదాలు ఎక్కువవుతున్నాయని తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలే సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. నియోజకవర్గంలో తాము పడుతున్న ఇబ్బందులు పార్టీ హైకమాండ్ దృష్టికి వెళతాయని వారు సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్నారు. దీంతో పార్టీ పరువు రోడ్డున పడుతుంది. అంతే కాదు.. సోషల్ మీడియాలో పడుతున్న వాటిని మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం కూడా చంద్రబాబు, లోకేశ్ దృష్టికి తీసుకెళ్లడం లేదన్న ఆరోపణలు కూడా చేస్తున్నారు. అసంతృప్తిని కప్పి ఉంచితే అది ఎన్నికల సమయానికి బయటపడుతుందన్న భావన టీడీపీ అభిమానుల్లో వ్యక్తమవుతుంది. తాజాగా సత్యవేడు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను ఆ పార్టీ కార్యకర్త నూతలపాటి హరిప్రసాద్ చౌదరి చేసిన పోస్టు వైరల్ గా మారింది. అతని పోస్టును చూసి చాలా మంది కార్యకర్తలు తమ నియోజకవర్గంలోనూ ఇంతేనని కామెంట్స్ పెడుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. సత్యవేడు ఎమ్మెల్యేగా ఆదిమూలం ఉన్నప్పటికీ అక్కడ హేమలత, గంగాప్రసాద్, నరసింహయాదవ్, మునస్వామియాదవ్, పద్మరాజు నాటి తిరుగుబాటు అభ్యర్థి చెరుకురసం రమేష్ బాబులు పార్టీలో పనిచేసిన వారికి అన్యాయం చేస్తున్నారని హరిప్రసాద్ చౌదరి ఆరోపించారు. పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా అధిష్టానం నిర్ణయించిన శంకర్ రెడ్డి టీడీపీ ఓటమి కోసం పనిచేసిన వారిని పక్కన కూర్చొని పెట్టుకొని వారికి ప్రాధాన్యం ఇస్తూన్నారన్నారు. దీంతో పార్టీ కోసం నిజంగా కష్టపడ్డ నాయకుల్లో కష్టాలు అంతర్మధనం ప్రారంభమై తిరిగి గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయనిచెప్పారు. ఇదే పరిస్థితి అనేక నియోజకవర్గాల్లో నెలకొందని అనేక మంది సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# మార్చి 15 నుంచి టెన్త్ ఎగ్జామ్స్

తిరుపతి, నవంబర్ 21, పదోతరగతి పరీక్షలను మార్చి 15 లేదా 21 నుంచి నిర్వహించడానికి విద్యాశాఖ సన్నద్ధమైంది. ఈసారి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. పూర్తి సాంకేతికత వాడుకొని ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించారు. పరీక్ష సెంటర్ నిర్ణయం నుంచి సిబ్బంది నియామకం వరకు అన్నింటినీ అమరావతి నుంచి చేపట్టనున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇంటర్ ప్రాక్టికల్స్‌కు, పండగలతో పదోతరగతి విద్యార్థులకు ఎక్కడా ఇబ్బంది రాకుండా పరీక్షల షెడ్యూల్‌ను నిర్ణయించనున్నారు. అందుకే మార్చి 16 లేదా 21 తేదీ నుంచి పరీక్షలు జరగనున్నాయి. 11 రోజుల పాటు జరిగే పరీక్షలకు ఆదివారం మినహా వేరే రోజు సెలవు రాకుండా ప్లాన్ చేస్తున్నారు.పదో తరగతి పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇవాళ రేపు విడుదల చేసే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. పరీక్షల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సాఫీగా టెన్షన్ లేకుండా పరీక్షలు రాసుకునేలా ఏర్పాట్లు చేయనున్నారు. సెంటర్‌కు సులభంగా చేరుకునేలా సాంకేతికతను వాడుకోనున్నారు. విద్యార్థులకు కేటాయించిన పరీక్ష సెంటర్ అడ్రస్‌ను క్యూఆర్ కోడ్ ద్వారా హాల్‌టికెట్‌పై ముద్రిస్తారు. దీంతో సెంటర్‌కు ఈజీగా చేరుకొనేలా ప్లాన్ చేస్తున్నారు. పరీక్ష కేంద్రం ఎంపిక నుంచి సిబ్బంది నియామకం వరకు అన్నింటినీ ఇప్పటి వరకు జిల్లా విద్యాశాఖాధికారులు పర్యవేక్షించే వాళ్లు. ఇప్పుడు ప్రభుత్వ పరీక్షల డైరెక్ట్ విభాగం వీటిని పర్యవేక్షిస్తోంది. రాష్ట్ర స్థాయి నుంచే కేంద్రం, కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బందిని నియామకం చేపడతారు. పరీక్షలు నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న పాఠశాలలను ముగ్గురు ఉన్నతాధికారుల టీం పరిశీలిస్తుంది. అక్కడ ఉండే పరిస్థితులు, ఇతర సౌకర్యాలను తనిఖీ చేస్తుంది. అన్నీ అనుకూలంగా ఉంటే వారికి పరీక్ష కేంద్రం అనుమతి ఇస్తుంది. పదో తరగతి పరీక్షల టైంలోనే ఇంటర్ ప్రాక్టికల్స్ ఉన్నందున జూనియర్ కాలేజీలలో సెంటర్ ఇవ్వకూడదని నిర్ణయించారు. ఒక్క పరీక్ష కేంద్రాల ఎంపిక మాత్రమే కాకుండా పరీక్షలు సజావుగా సాగేందుకు సిబ్బంది నియామకం కూడా నేరుగా రాష్ట్ర స్థాయి నుంచే చేపడతారు. చీఫ్ సూపరింటెండెంట్లు, విభాగ అధికారులు, ఇన్విజిలేటర్లు అందర్నీ కూడా డీజీఈ కార్యాలయం నుంచే నియమిస్తారు. గ్రేడ్-2 హెచ్‌ఎంలు, స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు, ఇతరుల వివరాలను ఆన్‌లైన్‌లో తీసుకుంటారు. వాటి ఆధారంగా నియామకాలు చేపడతారు. వాటిని ఆయ పాఠశాలలకు పంపిస్తారు. మరోవైపు తీసుకొని ఎంపిక చేసి, వాటి జాబితాలను జిల్లాలకు పంపనున్నారు.

# కొడాలి, వల్లభనేనిలకు స్వీట్ వార్నింగ్

విజయవాడ, నవంబర్ 21,

వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి సీరియస్ గా ఉన్నారు. పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ఎదురుగా చూస్తుంటే బలమైన కూటమి. ఆపై కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంది. మొన్ననే బీహార్ ఎన్నికల ఫలితాలతో ఎన్డీఏ దూకుడుగా ఉంది. భవిష్యత్తులో ఏపీలో అటువంటి ఫలితాలు వస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి. ఇటువంటి తరుణంలో తాను జాగ్రత్త పడకపోతే వచ్చే ఇబ్బందులు జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి 175 నియోజకవర్గాలపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన నియోజకవర్గాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయితే అక్కడ ఏమంత పరిస్థితి బాగాలేదని తెలుసుకొని జగన్మోహన్ రెడ్డి ఆశ్చర్యానికి గురయ్యారట. ఓ 20 మంది నియోజకవర్గ ఇన్చార్జిలు పార్టీకి అందుబాటులో లేరని గుర్తించారట. వారందరినీ తాడేపల్లికి పిలిపించి పార్టీలో ఉంటారా? నియోజకవర్గ బాధ్యతలు చూస్తారా? లేకుంటే ప్రత్యామ్నాయం చూసుకోమంటారా? అని అల్టిమేటం జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో జగన్మోహన్ రెడ్డికి అత్యంత ఇష్టమైన ఇద్దరు నేతలు ఉండడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. కొద్దిరోజులుగా మాజీ మంత్రి కొడాలి నానిగుడివాడ నియోజకవర్గానికి దూరంగా ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయన దారుణ పరాజయం చవిచూశారు. ఊహించని ఓటమి పొందారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి కొడాలి నాని కనిపించడం మానేశారు. తీవ్ర అనారోగ్యంతో



బాధపడుతూ హైదరాబాద్ కు పరిమితం అయ్యారు. గుండెపోటు రావడంతో ఆయన బొంబాయి లోని పేరు మోసిన ఆసుపత్రిలో చికిత్స పొందారు. అటు నుంచి హైదరాబాద్ వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. కానీ గుడివాడలో మాత్రం యాక్టివ్ కావడం లేదు. కేసుల భయంతోనే కొడాలి నాని నియోజకవర్గానికి దూరంగా ఉన్నారన్న టాక్ ఉంది. మూడు నెలల తర్వాత యాక్టివ్ అవుతానని చాలా రోజుల కిందట చెప్పారు నాని. ఇప్పుడు పార్టీ కార్యక్రమాలు సైతం గుడివాడలో నిర్వహించడం లేదు. దీనిపైనే జగన్మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే జగన్ ప్రశ్నించేసరికి కొడాలి నాని షాక్ కు గురైనట్లు సమాచారం.ఇక వల్లభనేని వంశీసైతం జగన్మోహన్ రెడ్డి పిలిచిన 20 మంది నేతల్లో ఒకరు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వల్లభనేని వంశీ పై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. చాలా రోజులపాటు వంశీ రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. జైల్లో ఉన్నప్పుడే తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత గన్నవరంలో యాక్టివ్ అవుతానని చెప్పారు. అయితే కాలం గడుస్తున్నా.. వల్లభనేని వంశీ మాత్రం గన్నవరంలో క్రియాశీలకం కావడం లేదు. అక్కడ పార్టీ కార్యక్రమాలు కూడా జరగడం లేదు. దీంతో జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్టివ్ కాకుంటే ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని చూసుకుంటానని కూడా హెచ్చరించారట. ఈ పరిణామాన్ని ఊహించని వల్లభనేని వంశీ ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారట.అయితే జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని సమర్థించే క్రమంలో కొడాలి నానితో పాటు వల్లభనేని వంశీ ప్రత్యర్థులపై విరుచుకుపడేవారు. ముఖ్యంగా చంద్రబాబుతో పాటు ఆయన కుమారుడు లోకేష్ విషయంలో ఈ ఇద్దరు నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలు మామూలుగా ఉండేవి కాదు. అయితే ఈ వ్యాఖ్యలే ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పలుచన చేశాయి. వీరి విషయంలో జగన్మోహన్ రెడ్డికి కూడా అనేక రకాల అభ్యంతరాలు ఉన్నాయి. ఇప్పుడు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండడంతో వీరిద్దరికీ షాక్ ఇచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# శబరిమల యాత్ర భక్తుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన పోలీసులు పై చర్యలు తీసుకోవాలి

విజయవాడ.. నవంబర్ 21,

నాస్తిక ఎల్డీఎఫ్ ప్రభుత్వ విధానాల వల్ల శబరిమలలో అయ్యప్ప భక్తులు పడుతున్న కష్టాలు చూసి నా హృదయం చలించిపోతందన్నారు. శబరిమల పవిత్ర క్షేత్రం పట్ల కనీస గౌరవం లేకుండా, భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో కేరళ కమ్యూనిస్ట్ ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసింది. అయ్యప్ప సేవా సంఘం, అమృతానందమయి మఠం లాంటి ధార్మిక సంస్థలు సేవ చేయకుండా అడ్డుకోవడం ఈ ప్రభుత్వానికి హిందువుల పట్ల ఎంత వ్యతిరేకత ఉందో తెలియజేస్తుంది. హిందువుల మనోభావాలను గౌరవించని ఈ ప్రభుత్వం తక్షణం తమ వైఖరిని మార్చుకోవాలి. భక్తుల ఇబ్బందులకు కేరళ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ డిమాండ్ చేశారు. శబరిమల పవిత్ర తను దెబ్బ తీయడానికి ఎల్ డీఎఫ్ కుట్రలు పన్నుతోందని మాధవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈమేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయం నుంచి మాధవ్ వీడియో విడుదల చేశారు

# బీజాపూర్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం. .ఒకరు మృతి

రంగారెడ్డి నవంబర్ 21,

మొయినాబాద్ పరిధిలోని కనకమామిడి గేటు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు కార్లు ఎదురు ఎదురు వచ్చి ఢీకొనడంతో ఒకరు స్పాట్ లోనే చనిపోయారు. 9 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ బీజాపూర్ రహదారిపై నిరంతరం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి

ఈ నెలలో బస్సు ప్రమాదం మరువక ముందే నిన్న లారీ ప్రమాదం జరిగింది. ఈరోజు కారు ప్రమాదాలు వాహనదారులు రోడ్డు పనులను వేగవంతం చేయాలన్నారు..

# ముందు నుయ్యి వెనుక గొయ్యి...

## కాంగ్రెస్ కిం కర్తవ్యం

హైదరాబాద్, నవంబర్ 21,

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హతా పిటిషన్లపై విచారణ ముగిసే దశలో ఉంది. సుప్రీం కోర్టు ధిక్కరణ నోటీసు జారీ చేయడంతో విచారణ వేగం పెంచారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేల క్రాస్-ఎగ్జామినేషన్ పూర్తి అయింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలుక తాజాగా నోటీసులు జారీ చేశారు. వీరిద్దరి విషయం పరిస్థితి మరింత సంక్లిష్టంగా ఉంది. ఈ ఇద్దరూ పార్టీ మారినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. పార్టీ మారలేదని పిటిషన్లు తిరస్కరించడానికి అవకాశం లేకుండా పోయింది. 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేపై 'అంటీ-డిఫెక్షన్ లా' కింద అనర్హతా పిటిషన్లు దాఖలు చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం, పార్టీ విప్ ధిక్కరించి మరో పార్టీలోకి చేరితే అనర్హతా వేటు వేయాలి. సుప్రీం కోర్టు జూలై 31, 2025న స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోమని ఆదేశించింది. అయితే, స్పీకర్ ఇంకా సమయంకోరారు. బీఆర్ఎస్ మళ్లీ సుప్రీంకోర్టులో ధిక్కరణ పిటిషన్ వేసింది. నవంబర్ 17న కోర్టు 'కాంటెంప్ట్' నోటీసు జారీ చేసి, "రాజకీయ పక్షపాతం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలి" అని హెచ్చరించింది. దీంతో స్పీకర్ వేగాన్ని పెంచుకుని, విచారణ పూర్తి చేస్తున్నారు. డిసెంబర్ 20లోపు నిర్ణయం ప్రకటించనున్నారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని వాంగ్మూలం ఇచ్చారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు క్రాస్-ఎగ్జామినేషన్‌లో "మేము బీఆర్ఎస్‌లోనే ఉన్నాం" అని చెప్పారు. వారు అఫిడవిట్‌లు సమర్పించి, "పార్టీ మార లేదు, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాం అంతే" అని వాదించారు. బీఆర్ఎస్ వద్ద విప్ ధిక్కరణకు సంబంధించిన గట్టి ఆధారాలు లేకపోవడం వల్ల, ఈ ఎనిమిది మందిపై అనర్హతా వేటు వేయకపోవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు. "అంటీ-డిఫెక్షన్ లా ప్రకారం, పార్టీ మారినట్లు ప్రూఫ్ లేకుండా అనర్హతా వేయలేరు" అని నిపుణులు చెబుతున్నారు. స్పీకర్ బీఆర్ఎస్ పిటిషన్లను తిరస్కరించవచ్చు. వారు కోర్టుకు వెళ్తారా లేదా అన్నది తర్వాత విషయం. కానీస్పీకర్ అయితే నిర్మయం తీసుకుంటారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ విషయంలో బీఆర్ఎస్ వద్ద గట్టి ఆధారాలు ఉన్నాయి. శ్రీహరి కుమార్తె కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా గెలిచారు. ఆయన తాను బీఆర్ఎస్ లో ఉన్నానని చెప్పుకునేందుకు అంగీకరించడం లేదు. నాగేందర్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ విషయాన్ని కాదనలేరు. ఇద్దరూ నోటీసులకు స్పందించకుండా అదనపు సమయం అడిగారు. ఇప్పుడు అఫిడవిట్లు సమర్పించాల్సి ఉంటుంది. ఈ ఇద్దరిపై నిర్ణయం తీసుకోవాలంటే అనర్హతా వేటు వేయాల్సిందే. అనర్హతా వేటు వేయాల్సిన పరిస్థితి వస్తే ఆ ఇద్దరితో రాజీనామాలు చేయించి ఉపఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని రాజకీయవర్గాలుచెబుతున్నాయి. అనర్హాత వేటు కంటే.. రాజీనామా ద్వారా ఉపఎన్నికలకు వెళ్లడం కీలకం. అయితే పార్టీ మార్పు ద్వారా వచ్చిన ఉపఎన్నికల విషయంలో ప్రజలు వ్యతిరేకంగా స్పందించడానికి అవకాశాలు ఉంటాయి. అందుకే సీఎం రేవంత్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపఎన్నికలు రావు అంటున్నారు. ఇలాంటి విషయాల్లో స్పీకర్ నిర్ణయమే ఫైనల్ అవుతుంది. అందుకే ఈ వివాదం.. సుప్రీంకోర్టులో కొనసాగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# జనం ఉంటేనా బయటకు వస్తారా...

నెల్లూరు నవంబర్ 21, (

జగన్మోహన్ రెడ్డి తన తీరు మార్చుకోవడం లేదు. తాను ఇంటి నుంచి బయటకు వస్తే జనం ఉండాల్సిందేనని చెబుతున్నారు. అది మృతుల కుటుంబాలకు పరామర్శకు వెళ్లినా.. లేకుంటే కోర్టు కేసులకు హాజరైనా.. బల ప్రదర్శన తప్పదు. చివరకు జైల్లో ఉన్న తమ వారిని పరామర్శించేందుకు వెళ్లినా అక్కడ జగన్ మామయ్య అంటూ గుక్క తిప్పుకునే ఏడ్చే సీన్లు ఉండాల్సిందే. ఎందుకంటే తాను ఎలివేట్ కాలేనన్న ఆందోళన జగన్మోహన్ రెడ్డిలో నిత్యం ఉంటుంది. అయితే తాజాగా ఆయన ఈరోజు హైదరాబాద్ వెళ్లారు. చాలా రోజులకు సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఎక్కడికక్కడే జన సమీకరణ స్పష్టంగా కనిపించింది. చక్కటి చిరునవ్వుతో చేతులెత్తి నమస్కరిస్తూ వారిని ఉత్తేజపరిచారు జగన్మోహన్ రెడ్డి. తాను కోర్టుకు వెళుతున్నాం అన్న విషయం కూడా మరిచిపోయి చిరునవ్వుతో.. వెకిలి నవ్వుతో వారిని ఉత్తేజపరిచారు.ఎందుకో జగన్మోహన్ రెడ్డి జనాన్ని మరిచిపోలేకపోతున్నారు. జనం లేకపోతే తన నాయకత్వం మరింత బలహీనం అవుతుందని భావిస్తున్నారు. దానికి కారణాలు లేకపోలేదు. ఎందుకంటే జనం సెంటిమెంటు నుంచి పుట్టిందే ఆయన పార్టీ. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో, అంతులేని సానుభూతి ఉన్న సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాదులు వేశారు జగన్మోహన్ రెడ్డి. అదే సెంటిమెంట్తో గోడలు కట్టారు. అడ్డగోలుగా స్లాబ్ కూడా వేశారు. ఇప్పుడు అందులో నిరంతరాయంగా నివాసం ఉండేందుకు అదే సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు. అందులో భాగమే తాను ఇంటి నుంచి బయటకు అడుగుపెట్టిన మరుక్షణం జనం కనిపించాలన్న తపన ఆయనది. కానీ జనం దానిని కోరుకోవడం లేదు. జనం ఆలోచన అంతా గడిబిడి వాతావరణం కాదు. చాలా పీస్ ఫుల్ గా ఆలోచిస్తున్నారు ఏపీ ప్రజలు. దానిని గుర్తించలేని స్థితిలో ఉన్నారు జగన్మోహన్ రెడ్డి.ఒక ప్రభుత్వం ఎలా నడపాలో జగన్మోహన్ రెడ్డిని చూసి నేర్చుకోవచ్చు. అయితే ఆయన గొప్పలా పాలించారు అని చెప్పడం లేదు కానీ. జగన్ లా పాలించకపోవడం అసలైన పాలన. ఇప్పుడు చంద్రబాబుచేస్తోంది అదే. జగన్మోహన్ రెడ్డి మాదిరిగా హడావిడి లేదు. బయటకు వెళితే జన సమీకరణ లేదు. కేవలం ఒక్కరే చంద్రబాబు వాహనంలో వెళ్తున్నారు. ఒకే ఒక్క గ్రామ ప్రజల మధ్య పథకాలను ప్రారంభిస్తున్నారు. పవన్ కళ్యాణ్ సైతం ఒంటరిగానే అడవికి వెళ్తున్నారు. రక్షణగా మందీ మార్బలం లేదు. ప్రభుత్వంలో ఉన్నామన్న దర్పం లేదు. అధికార పార్టీ వారు సింపుల్ గా ఉన్నారు. అధికారం నుంచి ప్రతిపక్షంలో మారిన వారు మాత్రం అదే దర్పాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈరోజు జగన్ హైదరాబాదులో అడుగుపెట్టిన మరుక్షణం భాగ్యనగరం ప్రజలకు చుక్కలు కనిపించాయి. అయితే జై కొట్టిన జనానికి ఇది కనిపించలేదు. జై కొట్టిన వారికి కనిపించలేదు. ఎటోచ్చి మిగతా ప్రజలే ఛీ కొడుతున్నారు.

# ఇంటర్ ఎగ్జామ్స్ కు అంతా సిద్ధం

హైదరాబాద్, నవంబర్ 21,

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఇకపై మరింత కట్టుదిట్టమైన నిఘా నీడలో ప్రాక్టికల్స్‌లో మాస్ కాపీయింగ్ లేకుండా జరగనున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కఠిన చర్యలకు ఉపక్రమించింది. గత ఏడాది కూడా ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలను అమర్చి.. ఇంటర్ బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ సారి ఫ్లయింగ్ స్క్వాడ్ల బృందాలను పెద్దసంఖ్యలో రంగంలోకి దించనున్నారు. అటు సీసీ కెమెరాలు.. ఇటు ఫ్లయింగ్ స్క్వాడ్లు నిఘాలో 'కమాండ్ కంట్రోల్' పరిధిలోని కళాశాలల్లోనే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో ప్రాక్టికల్స్ జరగనున్నాయి.వచ్చే ఏడాది ఫిబ్రవరి 2 నుంచి 21వ తేదీ వరకు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4 లక్షల మంది ఈ పరీక్షలకు హాజరవుతారు. గత ఏడాది సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో బోర్డు నుంచి ప్రాక్టికల్స్ పర్యవేక్షణ కోసం డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించలేదు. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల అనేక ప్రైవేట్ కాలేజీల్లో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేసుకోలేని పరిస్థితి దాపురించింది. ఈ సారి అన్ని పరీక్షా కేంద్రాల్లో పక్కాగా సీసీ కెమెరాలు అమర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. డిపార్ట్‌మెంటల్ అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను భారీ సంఖ్యలో ఏర్పాటు చేయనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఓ ప్రకటనలో తెలిపారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్
website : www.scr.indianrailways.gov.in

**Tender No. GR/E.29/I/209, Dated : 15-11-2025** PUB/1463

భారత రాష్ట్రపతి తరపున, ఎలక్ట్రికల్ బ్రాంచ్ ఆఫ్ ది చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే, వ్యాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి -521 241 ఈ క్రింది పనుల కోసం 15.12.2025న మధ్యాహ్నం 2 నుండి 45 గంటల వరకు సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం.: GR/E.29/1/209, తేదీ:15.11.2025 వివరణ: 1) WWS-GTPL కాలనీలోని టైప్-II స్టాఫ్ క్వార్టర్స్ 48 యూనిట్ల కోసం పాత రకం బ్యాటెన్ అల్యూమినియం వైరింగ్‌ను కొత్త రాగి వైరింగ్ మరియు ఉపరితల మాడ్యులర్ స్విచ్ బోర్డులతో మరమ్మతులు & భర్తీ చేయడం. 2) స్క్రాప్ డిపో WWS/GTPL వద్ద కొత్తగా ప్రతిపాదించబడిన లోడింగ్ షెడ్‌లకు విద్యుత్ ఏర్పాట్లు మరియు వైరింగ్ ఏర్పాటు "షెల్టర్లు మరియు నీటి కనెక్షన్‌లతో స్క్రాప్ డంప్ యార్డ్‌లో CC రోడ్ల నిర్మాణం దృష్ట్యా" మరియు "స్క్రాప్ డిపో WWS/GTPL వద్ద NF వస్తువులను నిల్వ చేయడానికి గోడౌన్ నిర్మాణం" దృష్ట్యా విద్యుత్ ఏర్పాట్లు & వైరింగ్. 3) వర్క్‌షాప్‌లలో నిర్వహణ సౌకర్యాల పెంపుదల కోసం మౌలిక సదుపాయాల అప్‌గ్రేడ్ దృష్ట్యా WWS/GTPL వద్ద AJTB లాత్ మరియు CNC ఎయిర్-ప్లాస్మా కటింగ్ మెషిన్ కోసం విద్యుత్ ఏర్పాట్ల ఏర్పాటు. పరిమాణం: 01 పూర్తయిన కాలం: 12 నెలలు. టెండర్ విలువ (రూ): 45,50,933.47- (రూపాయిలు నలభై ఐదు లక్షల యాభై వేల తొమ్మిది వందల ముప్పై మూడు మరియు నలభై ఏడు పైసలు మాత్రమే). బిడ్ సెక్యూరిటీ/ డిపాజిట్ చేయాల్సిన ఎర్నెస్ట్ మనీ (రూ): 91,000/- (రూపాయలు తొంభై ఒక్క వేలు మాత్రమే). టెండర్ డాక్యుమెంట్ ధర (రూ): ఉచిత ఆఫర్ చెల్లుబాటు: ప్రారంభ తేదీ నుండి 60 రోజులు టెండర్ రకం: పనులు IRGCC-2022 ద్వారా నిర్వహించబడే టెండర్. టెండర్ విధానం: ఓపెన్ టెండర్ - సింగిల్ ప్యాకెట్. పని యొక్క సారూప్య స్వభావం: వర్తించదు టెండర్ ముగింపు సమయం & తేదీ: 15-00 గంటలు తేదీ : 15.12.2025 టెండర్ ప్రారంభ సమయం & తేదీ: తేదీ 15.12.2025 15-15 గంటలు

టెండర్ డాక్యుమెంట్ మరియు సవరణ: వెబ్‌సైట్‌ను సందర్శించండి, టెండర్ కోసం http://www.ireps.gov.in పత్రం మరియు మార్పులు / క్వరీస్ ఏదైనా ఉంటే.

టెండర్లు తెరిచే తేదీ సెలవు దినంగా ప్రకటిస్తే, మరుసటి పని దినం అదే సమయాల్లో టెండర్లు తెరవబడతాయి.

**డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, WWS/ గుంటుపల్లి**

**E-Tender Notice No. 42-2025, Dated : 21-11-2025** PUB/1464

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఇంజనీర్/కోఆర్డినేషన్ / గుంతకల్ ఈ క్రింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తుంది. ముగింపు తేదీ & సమయం: 19.12.2025 మధ్యాహ్నం 3:00 గంటలకు

వరుస సంఖ్య: 01 టెండర్ సంఖ్య: ఇంజనీరింగ్-GTL-వెస్ట్-1988 పని వివరణ: గుంతకల్లు డివిజన్: DMM-GY & DMM-PAK విభాగాలు: ప్రతిపాదిత సెస్సు DEN/ పశ్చిమ అధికార పరిధిలోని ADEN/ATP & ADEN/MPL సబ్-డివిజన్లలో సెస్ చెల్లింపు కోసం మరమ్మత్తు/విస్తరీకరణ పనులు. (అనుబంధం ప్రకారం స్థానాలు) (లో ప్రకటించబడిన విలువ): 2,70,58,536.00 (బిడ్ సెక్యూరిటీ మొత్తం: 2,85,300.00)

వరుస సంఖ్య: 02 టెండర్ సంఖ్య: ఇంజనీరింగ్-GTL-వెస్ట్-1989 పని వివరణ: గుంతకల్ డివిజన్:- DMM-GY, KPD-TPTY & DMM-PAK విభాగాలు: - SW-I:- CTR(P) - 8.341 Tkm, TRR(P) - 12.623 Tkm, TSR(P) - 6,300 Tkm. SW-II:- TFR(All)-70.004 కి.మీలు SW-III:- %టిటిఆర్/టిటిఆర్ఆర్-111 సెట్స్ (FS+TWS+WCMSC)-07 సెట్లు, (TWS+WCMSC)- 22 సెట్లు & (WCMSC) -82 సెట్లు) కింద DEN-వెస్ట్/GTL అధికార పరిధి (స్థానాలు అనుబంధం ప్రకారం). ప్రకటన విలువ (రూ.): 4,14,14,059.04 బిడ్ భద్రత (రూ.) లో మొత్తం: 3,57,100.00

ఏదైనా కొరిజెండా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

**డివిజనల్ రైల్వే మేనేజర్ / వర్క్స్, గుంతకల్లు**

**Tender No. GTL-EM-60-2025-26 Dated : 20-11-2025** PUB/1465

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్లు ఈ క్రింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం.: GTL-EM-60-2025-26 పని పేరు: గుంతకల్లు డివిజన్: రాయచూర్, యాద్గిర్ మరియు పాకాల స్టేషన్ భవనాల వద్ద 13 ప్యాసింజర్ లిఫ్ట్‌లను ఏర్పాటు చేయడం మరియు రాయచూర్, యాద్గిర్, మంత్రాలయం రోడ్, ధోనే, తాడిపత్రి, ఆదోని, రాజంపేట మరియు గూటి రైల్వే స్టేషన్‌ల (లిఫ్ట్‌ల భాగం) సుమారు విలువ రూ. 5,48,65,022/-

ముగింపు తేదీ మరియు సమయం: 12-12-2025 మధ్యాహ్నం 3 గంటలకు టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్ యొక్క దిద్దుబాటు ఏదైనా ఉంటే, ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండరుదారులు టెండర్ డాక్యుమెంట్‌ను http://www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గమనిక: ఈ ఇ-టెండర్‌లో పాల్గొనడానికి/ బిడ్ చేయడానికి, టెండరుదారుడికి చెల్లుబాటు అయ్యే డిఎస్సి (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్) ఉండాలి.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, మెయిన్‌టెనెన్స్, గుంతకల్లు**

**Tender Notice No. 47/2025 Dated : 21-11-2025 SUPPLY OF STORES ITEMS e- Procurement Tender Notice** PUB/1469

కింది టెండర్లు ఆన్‌లైన్‌లో దాఖలు చేయబడ్డాయి. టెండర్లు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి తమ ఆఫర్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించాలని అభ్యర్థించబడింది. టెండర్ వివరణ, Qty, EMD, SD వెబ్‌సైట్‌లో చూడవచ్చు. మాన్యువల్‌గా సమర్పించిన ఆఫర్‌లు అంగీకరించబడవు. పోస్ట్ ద్వారా ఆఫర్‌లు స్వీకరించబడవు. టెండర్ ముగింపు సమయం టెండర్ గడువు తేదీ నుండి 14.30 గంటలు. "అన్ని స్వదేశీ ఆఫర్‌ల కోసం, www.ireps.gov.inలో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే EMD అంగీకరించబడుతుంది."

| టెండర్ నెం. | సంక్షిప్త వివరణ |
|---|---|
| 38252187B | కాస్నబ్ 22HS బోగీ కోసం ఔటర్ స్ప్రింగ్ |
| 30253550 | డ్రా గేర్ కోసం రబ్బరు స్ప్రింగ్స్ |
| 38252359 | పాలిమర్ ప్యాకింగ్ వాషర్ |
| 75251223A | వినైల్ పూతతో కూడిన అప్హోల్స్టరీ ఫాబ్రిక్ (కృత్రిమ తోలు) |
| 38251147 | వైడ్ జా అడాప్టర్ (AAR స్టాండర్డ్ వైడ్ జా క్లాస్ 'E') |
| 29251415 | EP సెచెరాన్ కాంటాక్టర్ కోసం MOH కిట్ |
| LH257147 | సరఫరా, సంస్థాపన కమిషన్ అగ్ని/పొగ గుర్తింపు వ్యవస్థ యొక్క ఇంటర్‌ఫేస్ యొక్క విభాగం |
| 82254944 | కాథ్లాబ్ ఉపయోగం కోసం PH (153054) బెలూన్ ఎక్స్‌పాండబుల్ ట్రాన్స్ కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ (TAVR) పరికరం కోసం ZRC |
| 29251356 | లేబ్రియంత్ బేరింగ్ క్యాప్ సెట్ |
| 38251154 | కాస్నబ్ 22HS బోగీ కోసం స్ప్రింగ్ ప్లాంక్ |
| 30251106 | ఆక్సిల్ బాక్స్ కోసం వెనుక కవర్ |
| 66258636 | ప్లాసర్ తయారీ యొక్క ట్రాక్ మెషిన్ విడిభాగాలు |
| 66258126 | TM విడిభాగాల సేకరణ |
| 66259370 | TM విడిభాగాల సేకరణ |
| 81255002B | షీల్డింగ్ గ్యాస్ |
| 6025PT030 | 60 కిలోల బరువుకు జిగురు జాయింట్. RDSO Drg.No.T-2572కి అనుగుణంగా PSC స్లీపర్‌లపై పట్టాలు. |
| 66259043 | ట్రాక్ మెషిన్ వస్తువుల సేకరణ. |

**గమనిక:- టెండర్ గడువు తేదీలు**
ఓపెనింగ్: తేదీ.08.12.2025న క్ర.సం.:01, తేదీ.09.12.2025న క్ర.సం.:02, తేదీ. 10.12.2025న క్ర.సం.:03, తేదీ.11.12.2025 నక్ర.సం.:04నుండి06 వరకు. తేదీ. 12.12.2025న క్ర.సం.: 07&08, తేదీ. 15.12.2025 న క్ర.సం.:09 నుండి 12 వరకు, తేదీ 16.12.2025న క్ర.సం.:13 తేదీ 17.12.2025న క్ర.సం.:14&15, తేదీ. 22.12.2025న క్ర.సం.:16, తేదీ. 23.12.2025న క్ర.సం.:17

**కొరిగెండమ్**

1) టెండర్ నోటీసు నెం.46/2025 తేదీ. 14.11.2025 టెండర్ నెం.SCR-CAP-TR-T25 తేదీ 05.12.2025న గడువు తేదీ సంక్షిప్త సమాచారం; USAలోని హార్స్కో రైల్‌కు IR కోసం TRT విడిభాగాల సరఫరా కోసం RCని ఇప్పటికే ఉన్న టెండర్ నెం.SCR-CAP-TRT25గా చదవవచ్చు.
2) టెండర్ నోటీసు నెం.44/2025 తేదీ. 31.10.2025 టెండర్ నెం.29255020A తేదీ 21.11.2025న గడువు తేదీ సంక్షిప్త సమాచారం E-70 బ్రేక్ సిస్టమ్ కోసం ఎలక్ట్రానిక్స్ కార్డుల సెట్‌ను గడువు తేదీ 28.11.2025గా చదవవచ్చు.
పైన పేర్కొన్న టెండర్లతో పాటు రూ.50 లక్షల కంటే ఎక్కువ విలువ కలిగిన ఇతర టెండర్లు కూడా ఉన్నాయి.
వివరాల కోసం, దయచేసి పైన ఉన్న రైల్వే వెబ్‌సైట్‌ను సందర్శించండి.

**ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్/ సికింద్రాబాద్**

**Tender No. GTL-EM-61-2025-26 Dated : 20-11-2025** PUB/1466

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్లు ఈ క్రింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం.: GTL-EM-61-2025-26 పని పేరు: గుంతకల్లు డివిజన్: రాయచూర్, యాద్గిర్, ధోన్, తాడిపత్రి, పాకాల మరియు అనంతపురం రైల్వే స్టేషన్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలపై 20 ప్యాసింజర్ లిఫ్ట్‌ల ఏర్పాటు (లిఫ్ట్‌ల భాగం) సుమారు విలువ (రూ.): 4,28,79,212.88/-

ముగింపు తేదీ మరియు సమయం: 12-12-2025 మధ్యాహ్నం 3 గంటలకు టెండర్ మరియు ఇతర వాటి బిడ్డింగ్ కోసం వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ, ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడింది. టెండర్ డాక్యుమెంట్ http://www.ireps.gov.in నుండి టెండర్లు ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు గమనిక: ఈ ఇ-టెండర్‌లో పాల్గొనడానికి/ బిడ్ చేయడానికి, టెండరుదారుడికి చెల్లుబాటు అయ్యే DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్) ఉండాలి.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్లు**

**Tender No. 22A-GSU-25-26-Sr.DEE-M-HYB** PUB/1467

సీనియర్ డీఈఈ/ఎం/హెచ్‌వైబీ తరపున మరియు తరువాత పనిచేస్తున్నారు. భారత రాష్ట్రపతి తరపున ఆహ్వానాలు కింది టెండర్లకు వ్యతిరేకంగా ఇ-టెండర్లు ముగింపు తేదీ. 18-12-2025, మధ్యాహ్నం 3:00. బిడ్డర్లు తమముగింపు తేదీ వరకు ఉన్న అనలు/నవరించిన బిడ్లుమరియు సమయం మాత్రమే. మాన్యువల్ ఆఫర్లు కావు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా అనుమతించ బడినవి, మరియు ఏదైనా అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించబడుతుంది పట్టించుకోలేదు.

వరుస సంఖ్య: 01 పని వివరణ: టెండర్ నం. 22A- GSU-25-26-Sr.DEE-M-HYB: హైదరాబాద్ డివిజన్: SC-MUE: స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు స్టేషన్ ఆవరణలతో సహా ప్రయాణీకుల ప్రాంతాలలో ప్రకాశం స్థాయిలకు మెరుగుదలలు- విద్యుత్ ఏర్పాట్లు (మిగిలిపోయిన పనులు) సుమారు ఖర్చు (రూ.): 3,79,47,912/- బయానా (రూ.): 3,39,700/-పూర్తి చేయు కాలం: 12 నెలలు ముగింపు తేదీ: 18-12-2025

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు స్థానం: సీనియర్ డిఇఇ/ఎం/హెచ్‌వైబి కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, హైదరాబాద్**

**Tender Notice** PUB/1468

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, సికింద్రాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ 12.12.2025 మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కింది పనులకు ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నెం.: 01 టెండర్ నెం. & తేదీ: C_SG_36_578 తేదీ: 21.11.2025 ముగింపు తేదీ:12.12.2025 పని పేరు: దక్షిణ మధ్య రైల్వే-భారతీయ రైల్వేలపై టెలికాం మౌలిక సదుపాయాల పెంపు మరియు అప్‌గ్రేడ్: SC డివిజన్‌లోని సబ్ డివిజన్ కార్యాలయాలు, OFC హట్‌లు మరియు SSE కార్యాలయాలలో LAN మౌలిక సదుపాయాలు మరియు టెలికాం నెట్‌వర్క్ సౌకర్యాన్ని అప్‌గ్రేడ్ మరియు బలోపేతం చేయడం. (IRPSM ID.11.05.33.24.3.54.018) సుమారు విలువ (రూ.): 5,25,56.623.94 బిడ్ భద్రత/EMD (రూ.): 4,12,800/-

మరిన్ని వివరాల కోసం www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండిబీ GCC 2022 ప్రకారం బిడ్ సెక్యూరిటీ/EMD చెల్లించాలి. *IRSGCC-2022 ప్రకారం, అన్ని టెండరు దారులకు ఇ-టెండర్ ఫారమ్‌లు ఉచితంగా జారీ చేయబడతాయి. (రిఫరెన్స్:IRGCC 2022 పార్ట్-1, క్లాజ్-3)

**సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/కో-ఆర్డర్/సికింద్రాబాద్**

A1861

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్ : http://ireps.gov.in www.scr.indianrailways.gov.in

# జోరుగా సాగుతున్న నీళ్ల వ్యాపారం

హైదరాబాద్, నవంబర్ 21,

శుద్ధ జలం పేరిట కొందరు వ్యాపారులు మంచి నీళ్ల వ్యాపారంతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్ల నీళ్లను సరఫరా చేస్తున్నా.. నీళ్ల వ్యాపారం జోరుగానే సాగుతోంది. వాటర్ ప్లాంట్ కేంద్రాల నిర్వాహ కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. కాలంతో సంబంధం లేకుండానే నీళ్ల వ్యాపారంతో యేటా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. సుమారుగా 50శాతం మంది ప్రజలు మినరల్ వాటర్ డబ్బా నీళ్లనే వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది.వేసవిలో ఈ వ్యాపారం మరింత ఊపందుకుంటుంది. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన మినరల్ వాటర్.. ప్రస్తుతం పల్లెలకు కూడా సరఫరా అవుతుంది. ప్రతీ గ్రామంలో ఒకటి, రెండు వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. గతంలో ప్రభుత్వం ఏర్పా టు చేసిన ఆర్వో ప్లాంట్లు మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజలు మినరల్ వాటర్ వైపే మొగ్గు చూపుతున్నారు.మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీళ్లు శుద్ధ జలమని అధికారులు ఎంత చెబుతున్నా.. ప్రజలు ప ట్టించుకున్నట్లే కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో అక్రమంగా మంచినీళ్ల వ్యాపారం జరుగు తున్నా.. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కనిపించడం లేదు. అంతటా నిబంధనలకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్లను నడుపుతున్నా.. సంబంధిత శాఖల అధికారులు ప ట్టించుకున్న దాఖలాలే కనిపించడమే లేదు. ఏదైనా ఫిర్యాదులు వస్తే హడావుడి చేయడం, ఆ తర్వాత సైలెంట్ అయిపోవడం అధికారులకు అలవాటుగా మా రిందంటున్నారు. ఇంత జరుగుతున్నా.. జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కొంత మంది వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నేరుగా నీటిని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వాటర్ ప్లాంట్ కేంద్రాలలో నీటిని శుభ్రపర్చకుండానే సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. చాలా చోట్ల శుద్ధి చేయని నీటి క్యాన్లలోనే నీళ్లను నింపుతూ ఇంటింటికీ సరఫరా చేస్తున్నారు. ఆ నీటినే మినరల్ వాటర్గా భావిస్తున్న ప్రజలు అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ప్రతీ నిత్యం ప్లాస్టిక్ డబ్బాలను శుభ్రపర్చాల్సి ఉండగా.ఏ వాటర్ ప్లాంట్ కేంద్రంలో నూ ఇలాంటి పరిస్థితి కనిపించడం లేదు. 20లీటర్ల ప్లాస్టిక్ క్యాన్ను ఆరు నెలల వరకు వినియోగిస్తే దానిని తిరిగి వాడకూడదనే నిబంధన ఉ



న్నప్పటికీ.. అంతటా రెండు, మూడేళ్లుగా ఒకే వాటర్ క్యాన్ను ఉపయోగిస్తూ నీటిని సరఫరా చేయ డం పరిపాటిగా మారింది. నాసిరకమైన ప్లాస్టిక్ డబ్బాలు, నొక్కులు పడి లోపలి భాగంలో నాచు, పాకురు పేరుకుపోతున్నా.. పట్టించుకోవడమే లేదని వినియోగదారులు చెబుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలు పూర్తిగా నల్లబడిపోయి అధ్వానంగా కనిపిస్తున్నా.. మార్చే ప్రయత్నం కూడా చేయడం లేదు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే అవ కాశముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.వాటర్ ప్లాంట్ నిర్వాహకులు తన ఇంటి వద్ద, కానీ పొలంలో కానీ ఒక నీటీ బావిని (అనగా బోర్ )వేయించుకో ఇష్టారాజ్యంగా నీటిని సరఫరా చేస్తున్నా.. అడిగే వారే కరువవుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అసలు నిబంధనల ప్రకారం బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాం డర్డ్) నిర్ధేశించిన ప్రమాణాల ప్రకారమే నీటిని శుద్ధి చేయాలి. అలాగే విశాలమైన గదులతో పాటు ఏయిర్ కండిషన్ ఉన్న గదులు, ప్రయోగశాల తప్పనిసరిగా ఉండాలి. రసాయన శాస్త్రంలో గాని, మైక్రో బయాలజీ లో కనీసం డిగ్రీ పట్టా పొందిన వారు నీటి శుభ్రతను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఎంత మోతాదులో కాల్షియం, మెగ్నిషియం ఉందో? గమనిస్తూ ఉండాలి.కానీ, ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. కేవలం పదో తరగతి ఉత్తీర్ణత కాకపోయినా కొందరు యువకులను నియ మించుకొని యథేచ్ఛగా నీటివ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. అర్హత, అను భవం ఉన్న వారు ఎక్కడా కనిపించడం లేదు. అంతేకాకుండా నీటిని నింపడా నికి ముందు ప్లాస్టిక్ క్యాన్లను శుభ్రంగా కడిగి రివర్స్ ఆస్మోసిస్ వ్యవస్థ ద్వారా నీటిలో బ్యాక్టీరియాను నిర్మూలించాల్సి ఉంటుంది. ఆ తర్వాత బయోలాజికల్ బ్యాక్టీరియా పరీక్షలు జరపాలని నిపుణులు పేర్కొంటు న్నారు. అయినా ఎక్కడా ఇలాంటి నిబంధనలు పాటించిన దాఖలాలే కపిపించడం లేదు.

# ఢిల్లీకి చేరిన కాంగ్రెస్ కర్ణాటక పంచాయితీ



బెంగళూరు, నవంబర్ 21,

ఇప్పటికే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దారుణంగా మారింది. కర్ణాటక , తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఆ పార్టీ అధికారంలో ఉంది. ఇటీవల బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహా ఘట్ బంధన్ గెలుస్తుందని.. అందులో కాంగ్రెస్ పార్టీకి సింహభాగం లభిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ ఊహించిన విధంగా బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఫలితాలు రాలేదు. పైగా ఈసారి సింగిల్ డిజిట్ స్థానాలకు మాత్రవే కాంగ్రెస్ పార్టీ పరిమితం అయిపోయింది. ఒకరకంగా ఆ పార్టీ అగ్రనాయకత్వానికి బీహార్ ఎన్నికలు తీవ్ర ఇబ్బందికరంగా పరిణమించాయి. ఈ పరిణామాలు ఇలా ఉండగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి.. కర్ణాటక రాష్ట్రంలో సిద్ధరామయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అయితే కొంతకాలంగా ఇక్కడ ముఖ్యమంత్రి మార్పు ఖాయమని ప్రచారం జరుగుతోంది. ఆ మధ్య సిద్ధరామయ్య ఓ భూ కుంభకోణంలో చిక్కుకున్నారు. దీనికి సంబంధించి సిద్ధరామయ్య, ఆయన కుటుంబ సభ్యులపై రకరకాల ఆరోపణలు వినిపించాయి. అయితే దీనిపై ఇప్పటికి విచారణ కొనసాగుతూనే ఉంది. ఇది ఇలా ఉండగానే సీతారామయ్య ను మార్చుతారని.. ఆయన స్థానంలో డీకే శివకుమార్ ను ముఖ్యమంత్రిగా చేస్తారని ప్రచారం మొదలైంది. అయితే నిన్నటి వరకు ఇది మీడియాలో ప్రచారంగా మాత్రమే ఉండేది. ఉన్నట్టుండి కర్ణాటక రాష్ట్రంలో ఊహించని విధంగా రాజకీయ పరిణామాలు మారిపోయాయి. ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ చుట్టూ అక్కడి రాజకీయాలు కేంద్రీకృతమయ్యాయి.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, కొంతమంది ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీ వెళ్లారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా రెండున్నర సంవత్సరాలు అవుతోంది. ఈ క్రమంలో పవర్ షేరింగ్ కోసం అధిష్టానం మీద ఒత్తిడి తీసుకురావడానికి డీకే శివకుమార్ ఢిల్లీ వెళ్ళినట్టు తెలుస్తోంది. బుధవారం రాత్రి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో, గురువారం తీసి వేణుగోపాల్ తో డీకే ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భేటీ అవతారని తెలుస్తోంది. జాతీయ మీడియాలో ప్రధానంగా ఈ వార్తలు ప్రసారం అవుతున్న నేపథ్యంలో కచ్చితంగా ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ పరిణామాలపై డీకే వర్గం ఇంతవరకు నోరు మెదపలేదు. ఢిల్లీ ఎందుకు వెళ్తున్నారని విషయంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు.

కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన తర్వాత వాస్తవానికి డీకే శివకుమార్ కు ముఖ్యమంత్రి పీఠం ఇవ్వాలని అధిష్టానం నిర్మించినట్లు సమాచారం. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడానికి కూడా శివకుమారే ప్రధాన కారణం. అయితే అధిష్టానంలో కొంతమంది వ్యక్తులు సిద్ధరామయ్యకు అనుకూలంగా ఉండడంతో శివకుమార్ కు దక్కాల్సిన ముఖ్యమంత్రి పీఠం సిద్ధ రామయ్యకు సొంతమైంది. అయితే అప్పట్లో పవర్ షేరింగ్ ఒప్పందం కుదిరినట్టు సమాచారం. అందువల్లే డీకే శివకుమార్ ఆ విషయాన్ని గుర్తు చేయడానికి ఢిల్లీ వెళ్లినట్టు సమాచారం.

# పత్తి రైతులకు నిరాశేనా

అదిలాబాద్, నవంబర్ 21

ఒకప్పుడు తెల్లబంగారంగా విరాజి ల్లిన పత్తి నేడు రైతుల జీవితాల్లో కల్లోలం సృష్టిస్తున్నది. అతివృష్టి, అనావృష్టులతో దిగుబ డులు తగ్గటం, ప్రభుత్వం ప్రకటిస్తు న్న మద్దతు ధర రైతులకు ప్రయోజనకరం గా లేకపోవటం, బహిరంగ మార్కెట్లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు, పాలకుల విధానాలు ఇందుకు కారణంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల మధ్య నేడు మార్కెట్లో లభిస్తున్న పత్తి ధరలు రైతాంగంలో తీవ్ర ఆందోళన కు గురి చేస్తున్నాయి.సీజన్ ఆరంభం నుంచి అన్నదాతకు కాలం పరీక్ష పెడు తూనే ఉంది. జూన్, జులై నెల లో వర్షాలు రైతులతో దాగుడు మూతలాడటంతో పాటు, మొంథా తుఫాన్ తీరని నష్టా న్ని మిగిల్చింది. మరోవైపు మార్కెట్లు, జిన్నిం గ్ మిల్లులు, సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తి కొనుగోళ్ళ ను సోమవారం నుం చి బంద్ పెట్టారు. దీంతో పత్తిని అమ్ముకు నేందుకు వచ్చిన రైతులకు నిరాశ తప్ప డం లేదు. డబ్బులు అత్యవసరమైన రై తులు త క్కువ ధరకు దళారులకు పంట ను విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొం ది. పత్తి రైతుల కష్టాల పై విజయ క్రాంతి కథనం..ఖర్చులు బారెడు, లాభాలు చారెడుడజిల్లాలో తెల్ల బంగారం సాగు చేసిన రై తులకు కష్టాలు తప్పట్లేదు. పెరిగిన విత్త నాలు, ఎరువుల ధరలతో పాటు సాగుకో సం ఒక్కో ఎకరానికి రూ. 40 నుంచి రూ. 50 వేల దాకా ఖర్చు చేశారు. కనీసం ఎక రానికి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తే, లాభా ల మాట ఎలా ఉన్నా కనీసం పెట్టుబడుల మందమైనా వచ్చే అవకాశముంటుందని రైతులు భావించారు. ఈ క్రమంలో పంట చేతికొచ్చే సమయంలో తుపాన్ ప్రభావం తో ఏకధాటిగా కురిసిన వర్షాలకు అనేక ఎకరాలలో ప త్తి పంట తీవ్రంగా దెబ్బతి న్నది. ఖమ్మం జిల్లాలో లక్షా 79వేల 287 ఎకరాలు, భద్రా ద్రి కొత్తగూడెం జిల్లాలో లక్షా 99వేల 720 ఎకరాల్లో ఈ ఏడాది పత్తి పంట సాగైంది. వర్షాభావం, తెగుళ్లు, తుపాను వంటి సమస్యలతో దిగుబడు లు గణనీయంగా పడిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 8 శాతం తేమ ఉన్న ఏ గ్రేట్ పత్తి క్వింటాలుకు రూ.7521 నిర్ణ యించింది. 9 నుంచి 12 శాతం వరకు తేమ ఉంటే ఆ పత్తిలో తేమ శాతాన్ని బట్టి మద్దతు ధరను తగ్గించి కొనుగోలు చేస్తారు. జిల్లాలోని పలు జిన్నింగ్ మిల్లుల్లో తేమ శాతం సాధారణ స్థాయిలో ఉ న్నప్పటికీ తేమ శాతం ఎక్కువ శాతం ఉందంటూ సాకు చూపిస్తూ పత్తి రైతు లను మోసం చేస్తున్నారనే ప్రచారం జరు గుతున్నది. మరోవైపు ధాన్యం మాదిరిగా పత్తి ఆరబెట్టుకునే పరిస్థితి ఉండదు.మార్కెట్కు అమ్మకానికి తెస్తే అయితే సీసీ ఐకి లేదంటే ప్రైవేట్గా అమ్ముకొని ఇంటి కి పోవాల్సిందే. ఒకసారి ఇంటి నుంచి వాహనంలో తెచ్చిన పత్తిని మళ్లీ తీసు కోపోవాలంటే కిరాయి మీద పడి రవాణా ఖర్చు తడిసి మోపెడు అవుతుంది. దీంతో తేమ పత్తి నల్లగా మారిందనే సాకుతో ప్రైవేట్ వ్యాపారులు క్వింటాకు రూ.1000 నుంచి రూ.2 వేలు తగ్గించి కొనుగోలు చేస్తు రైతుల నడ్డివిరుస్తున్నారు.ప్రభుత్వం డిమాండ్ ఉన్నచోట సకాలం లో సీసీఐ కేంద్రాలు ప్రారంభించకపోవడం దళారులకు కలిసి వచ్చింది. గ్రామాల్లో పలువురు ఫర్టిలైజర్ యజమానులు, వడ్డీ వ్యాపారులు, పత్తివ్యాపారుల అవతారం ఎత్తారు. ఏజెంట్లను నియమించుకుని తమ కు పరిచయం ఉన్న వారితో ఆయా ప్రాంతాలలో పత్తిని కొనుగోలు చేస్తున్నారు. తమకు రవాణా ఖర్చులు తప్పడంతో పాటు అక్కడిక్కడే డబ్బులు చెల్లిస్తారనే ఉ ద్దేశంతో రైతు లు కూడా వారికే పత్తిని విక్రయించడానికి సుముఖత చూపుతు న్నా రు.దళారులు రైతులను మద్ద తు ధరలో రూ.2వేల వరకు ముంచుతున్నారు. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు కొట్లాది రూపాయలు నష్టపోయా రు. కాగా, పత్తిని తూకం వేసేటప్పుడు ఎలక్ట్రానిక్ కాంటాలను వినియోగిం చాల నే నిబంధన ఉన్నా, గ్రామాల్లో ఎక్కడా అవి కనిపించడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా దళారులు పాతరకం కాం టాలను వినియోగిస్తున్నారు. పాత రకం బాట్లు వాడడంతో క్వింటాలుపై సుమారు 15 కిలోల పత్తిని అదనంగా తూకం వేస్తు న్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో తాము మరింతగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సీసీఐ



కోనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని,దళారుల దందాకు అడ్డుకట్ట వేసి తమకు న్యాయం చేయా లని రైతులు కోరుతున్నారు.

# ఎయిర్ పోర్టు తరహాలో రైల్వేస్టేషన్

హైదరాబాద్, నవంబర్ 21,

ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దార్శనికతతో, భారతీయ రైల్వేలు రైల్వే స్టేషన్లను భారీ స్థాయిలో పునరాభివృద్ధి చేయడం ద్వారా ఓ పెద్ద పరివర్తనను చేపడుతున్నాయి. 'అమృత్ భారత్ స్టేషన్ పథకం' (ఏబీఎస్ఎస్)కింద తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్లను రూ. 2,750 కోట్ల



అంచనా వ్యయంతో పునరాభివృద్ధి చేస్తున్నారు. ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి, వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి ఇవి ఉపయోగపడతాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 2023 ? ఫిబ్రవరి 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేసినప్పుడు ఈ మిషన్కు గొప్ప విశిష్ఠత లభించింది. ఈ జాబితాలో ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనుల ప్రధాన పునారభివృద్ధి కూడా ఉంది .వీటిలో బేగంపేట, వరంగల్, కరీంనగర్.. ఈ 3 రైల్వే స్టేషన్లను ప్రధాన మంత్రి ప్రారంభించారు. మిగిలిన స్టేషన్లలో పనులు కొనసాగుతున్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృక్పథంతో నిరంతర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏబీఎస్ఎస్) అనే విధానాన్ని రూపొందించింది. ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణముగా వివిధ కీలక అంశాల అభివృద్ధి చేయాలనే ఆలోచనతో మాస్టర్ ప్లాన్ ప్రకారం రూపొందించి అమలుపరచడంప్రధాన ఉద్దేశ్యం .

మలక్పేట రైల్వే స్టేషన్ హైదరాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది. దీనిని సబర్బన్ గ్రేడ్–3 (ఎస్.జి–3)గా వర్గీకరించబడింది. ఈ స్టేషన్ కాచిగూడ ? ఫలక్నుమా సబర్బన్ మార్గంలో ఉన్న మలక్పేట ప్రాంతం, దాని చుట్టుపక్కల ప్రయాణీకులకు సేవలు అందిస్తుంది.

ఎంఎంటీఎస్ సర్వీసులతోపాటు కాచిగూడ ? కర్నూలు తుంగభద్ర ఎక్స్ప్రెస్ ఌ కాచిగూడ ? గుంటూరు ఎక్స్ప్రెస్ వంటి ముఖ్యమైన ఎక్స్ప్రెస్ రైళ్లు కూడా ఆగుతాయి.

అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏబీఎస్ఎస్) కింద సుమారు రూ. 26.5 కోట్లతో పునరాభివృద్ధి కోసం ఈ స్టేషన్ను ఎంపిక చేశారు.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అందించే సౌకర్యాలు ఇవే

స్టేషన్ ఆవరణ ప్రాంత అభివృద్ధి

పార్కింగ్ షెడ్ల ఏర్పాటు/స్థల మార్పిడి

స్థానిక కళలకు ప్రోత్సాహం, సెల్ఫీ పాయింట్లు, సూచిక బోర్డుల సదుపాయం

ప్రవేశ ద్వారాల ఏర్పాటు

రెండు ప్రవేశాలలో స్టేషన్ ముఖభాగానికి మెరుగుదలలు

12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబి ) ఏర్పాటు

ప్లాట్ఫారమ్లపై పై కప్పు ఏర్పాటు

2 ఎస్కలేటర్లు, 2 లిఫ్టుల ఏర్పాటు

ప్లాట్ఫామ్ ఉపరితలాన్ని మెరుగుపరచడం

ల్యాండ్ స్కేపింగ్

స్టేషన్ ముఖభాగం లైటింగ్

మెట్రోకు అనుసంధానం

రైళ్ళకు సంబందించిన సమాచార బోర్డుల ఏర్పాటు

చేపట్టిన రైల్వే షేషన్ పునరాభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి ఇదీ..

వాణిజ్య సముదాయం నిర్మాణం

టెర్రస్ స్లాబ్ నిర్మాణం పూర్తయింది. గ్రౌండ్ ఫ్లోర్లో నిర్మాణ పని, మొదటి అంతస్తులో ఆధునీకరించిన బుకింగ్ కార్యాలయం కోసం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ప్లంబింగ్ పనులు మరియు, ప్లాస్టరింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.

# యువత సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలి

## - శ్రీశ్రీ దేవాంత రామానుజియర్ స్వామి

,– హైదరాబాద్... నవంబర్ 21

ప్రముఖ సామాజికవేత్త మణిదీప్ జన్మదిన వేడుకాలు సోమాజిగూడ కత్రియా హోటల్లో ఘనంగా జరిగాయి.యువతరం అనేక సమస్యలతో పోరాడుతున్న నేటి భారతావనిలో ఒక దృఢ సంకల్పం యువత మార్పు కోసం మణిదీప్ అతిపిన్న వయసులోనే ట్రస్టును ఏర్పాటు చేసి సామాజిక సేవకు పూనుకున్నారు. కరోనా మహమ్మారి సమయంలో బయటికి రావడానికి భయపడ్డా ప్రజానీకానికి నేనున్నానంటూ, అండగా నిలబడి చలిలో పడుకునే యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు.అటువంటి వ్యక్తిత్వం ఉన్న మనిషి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేలా ప్రముఖ వేద పండితులు చినజీయర్ స్వామి నుండి మొదలుకొని వారి శిష్యులందరూ ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీస్సులు ఇవ్వడంతో పాటు యువత చెడు మార్గాన్ని వదిలి మణిదీప్ లాంటి యువ సామాజికవేత్తను స్ఫూర్తిగా తీసుకొని విద్యా ఉద్యోగంలో రాణించడంతోపాటు సమాజ సేవలో కూడా వారి వంతు పాత్ర పోషించేలా ప్రతి యువకుడు యువతీ కృషి చేయాలని ఈ సందేశం ప్రతి కుటుంబం అందిపుచ్చుకోవాలని సేవా మార్గం తో కలిగే సంతృప్తి సంపాదనలో ఉండదనే విషయాన్ని గుర్తిరగాలని సందేశాన్ని ఇచ్చారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి.

## -మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ డిమాండ్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)నవంబర్21:

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ ల కులవృత్తి అయిన మత్స్యకారుల దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ శుక్రవారం అన్నారు.ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని



హనుమకొండలోని మెపా రాష్ట్ర కార్యాలయంలో జెండా ఎగురవేశారు. అనంతరం హనుమకొండలోని 8వ డివిజన్ పరిధిలోని గుడి బండల్ ప్రాంతంలో జెండా ఎగురవేశారు.మెపా పిలుపు మేరకు కార్యక్రమానికి వచ్చిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు వర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.అనంతరం పులి దేవేందర్ మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారులను సన్మానించుకోవడం హర్షనీయమన్నారు.ఇక నుండి ప్రతి సంవత్సరం మెపా ఆధ్వర్యంలో మత్స్యకారుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముదిరాజ్ ల కులదైవం పెద్దమ్మతల్లి బోనాల పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆ రోజును సెలవుదినంగా ప్రకటించాలని ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.ముదిరాజుల విద్యార్థుల కోసం ఒక భవనాన్ని హన్మకొండ నగరంలో నిర్మించడం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు.

సమిష్టిగా పోరాడితేనే ముదిరాజుల హక్కులు సాధించుకోగలరని,హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం కార్యక్రమానికి హాజరైన అనంతరం కార్యక్రమానికి హాజరైన విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ విద్యార్థుల కోసం నగరంలో భవనం నిర్మాణానికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక సభ్యులు బోనాల రమేష్ ముదిరాజ్, మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్,హనుమకొండ, ములుగు జిల్లాల అధ్యక్షులు పులి రాజేష్ ముదిరాజ్, అచ్చునూరి కిషన్ ముదిరాజ్,హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్, మేటపల్లి సాంబయ్య, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోలుదాసరి రాము ముదిరాజ్,మహిళలు,

## సోలిపేట గ్రామంలో ఘనంగా ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవ వేడుకలు

సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్



21:సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం సోలిపేట గ్రామంలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మత్స్య కార్మికులు గద్దెకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గుర్తును రంగులు వేసి అలంకరించారు. మత్స్య కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు మత్స్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు ఈదుల యాదగిరి ఆదేశాల మేరకు సోలిపేట గ్రామం ముదిరాజుల సంఘం సభ్యులు కుల పెద్దమనిషి ఈదుల పెద్ద యాదగిరి, అమ్మటి సత్తయ్య, ఈదుల మల్లయ్య, మేకల కృష్ణయ్య, మట్టపల్లి రామచంద్రు, ఈదుల చంద్రయ్య, శ్రీరాములు, పెద్ద సైదులు, మధుసూదన్, గౌతమ్, అమ్మటి వెంకన్న, పెద్ద రమేష్, చిన్న రమేష్, నరేష్, రాంబాబు, ముదిరాజ్ సంఘ సభ్యులు అందరూ జెండావిష్కరణలో పాల్గొన్నారు.

# జ్యోతిర్వాస్తు విద్యా పీఠంలో ఏర్పాటు కానున్న ప్రపంచంలో అతి పెద్ద నంది విగ్రహం

- ఎర్దనురు గ్రామంలోని పెద్ద రాతి నుండి నంది విగ్రహం తీర్చిదిద్దడానికి శ్రీకారం
- నంది విగ్రహపనుల పూజా కార్యక్రమంలో పాల్గొన్న జగ్గారెడ్డి
- సిఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి.ఆలయాలు, మసీదులు, చర్చిల కోసం నిధులు అందేలా చూస్తా
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 21:

హిందూ, ముస్లిం, క్రిస్టియన్ తదితర మతాలకు సంబంధించిన ఆలయాలు, మసీదులు, ప్రార్థన మందిరాలు, ఇతర ధార్మిక కార్యక్రమాల కోసం సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి అవసరమైన నిధులు కేటాయించేలా చొరవ తీసుకుంటానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. త్వరలో సంగారెడ్డి నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉందని వివరించారు. సంగారెడ్డి మండలం ఫసల్వాది లోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ప్రపంచంలోనే అతిపెద్ద నంది విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎర్దనూరు గుట్టల్లో అవసరమైన పెద్ద రాయి ఇందులో భాగంగా ఎర్దనూరు గుట్టల్లో అవసరమైన పెద్ద రాయిని కనుగొన్నారు. ఆ బండరాయిని సంగారెడ్డిలోని విద్యాపీఠానికి త్వరలోనే తీసుకొచ్చేలా పనులు ప్రారంభించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఈ పనులను పరిశీలించారు. నంది విగ్రహ నమూనాను ఈ సందర్భంగా జ్యోతిర్వాస్తు విద్యాపీఠం సిద్ధాంతి డాక్టర్ మహేశ్వర శర్మ ఆయనకు వివరించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల ద్వారా ఆదాయం చేకూర్చాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 21:



వ్యర్థాల ద్వారా ఆదాయం చేకూర్చేలా మున్సిపల్ అధికారులు ప్రణాళికలు రూపొదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం జిల్లా లోని మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్ పెక్టర్లతో వ్యర్థాల నిర్వహణపై ఆయన వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాల్టీలలో సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లలో గానీ, వ్యర్థాలను వేరు చేసే కేంద్రాలలో గాని ఘన వ్యర్థ పదార్థాలలోని తడి, పొడి, ప్లాస్టిక్, రీ సైక్లింగ్ చేసే వాటిని వేరు చేసి మట్టిలో సహజంగా విచ్చిన్న మయ్యే పదార్థాల ద్వారా ఎరువులు తయారు చేసి ఆదాయం చేకూర్చుకోవాలని అలాగే అన్ని మున్సిపాలిటీలలో వ్యర్థాలను వేరు చేసే కేంద్రాలు కార్యకలపాలు నిర్వహించేలా చూడాలని సూచించారు.పర్యావరణానికి హాని కల్గించే విష పదార్థాలు , పారిశ్రామిక వ్యర్థాలు లాంటి కాలుష్య నీరు చెరువులలో, కాలువలలో కలవకుండా సరైనా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫి రెన్స్ కు అదనపు కలెక్టర్ కే సీతారామారావు,మున్సిపల్ కమిషనర్లు హన్మంత రెడ్డి, రమాదేవి, శ్రీనివాస రెడ్డి, మున్వర్ అలీ,ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు, తదితరులు హాజరైనారు

# ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోండి : జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

## - బాలసదనంలో ఘనంగా ప్రపంచ బాలల దినోత్సవం

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 21 :

సంగారెడ్డి బాలసదనంలో ప్రపంచ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సౌజన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూబాలసదనం విద్యార్థులు అనాథలమని అధైర్యపడకుండా, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి, నారాయణఖేడ్ పట్టణాల్లో బాలసదనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా అధికార యంత్రాంగం మీకు అండగా ఉంటుంది. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించండి" అని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.పిల్లల సురక్షిత జీవనం కోసం ప్రభుత్వం అన్ని విధాల రక్షణ కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియా నుండి దూరంగా ఉండాలని,



ఏవైనా సమస్యలు ఉంటే ధైర్యంగా చెప్పాలని సూచించారు.ఇక్కడున్న పిల్లలందరూ అడాప్ట్ అయ్యి తమ తల్లిదండ్రుల వద్దకు వెళ్లే రోజు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుంది అని కలెక్టర్ అన్నారు.బాలసదనాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని, కస్తూరిబా స్కూళ్లు సహా జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల్లో చదివే అవకాశం బాలసదనం విద్యార్థులకు కల్పిస్తున్నట్లు తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ..బాలల హక్కుల పరిరక్షణ కోసం న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అతిథులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులు డా. చక్రపాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

# నైట్ డ్యూటీ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి :

## ఎం. సుధాకర్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 21: కేజీబీవీల్లో పనిచేస్తున్న అకౌంటెంట్లకు, వర్కర్లకు నైట్ డ్యూటీలు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా డీఈవో రాజు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ,కేజీబీవీ అకౌంటెంట్లకు నైట్ డ్యూటీలు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేజీబీవీలు విజయవంతంగా నడవడంలో టీచింగ్ సిబ్బందితోపాటు అంతకన్నా ఎక్కువ నాన్ టీచింగ్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. టీచింగ్ సిబ్బందితో పోలిస్తే నాన్ టీచింగ్, వర్కర్లకు అతి తక్కువ వేతనాలు ఉన్నాయన్నారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కేజీబీవీల్లో పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. హెచ్ఎంఎస్ విధానంతో అకౌంటెంట్లు పనిఒత్తిడికి గురవుతున్నారన్నారు. కేర్ టేకర్లను నియమించాలనీ, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తుంటే, వీరి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోగా, అదనంగా నైట్ డ్యూటీలు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం వారిని మరింత ఆందోళనకు గురిచేసిందన్నారు. అకౌంటెంట్లకు ఫైనాన్షియల్ సంబంధమైన విధులు ఉంటాయనీ, అకాడమిక్ బాధ్యతలు టీచింగ్ సిబ్బంది చూస్తారన్నారు. అకౌంటెంట్లకు విద్యార్థులతో ప్రత్యక్ష అనుబంధం పెద్దగా ఉండదనీ, అయినప్పటికీ వారికి నైట్ డ్యూటీ కేటాయించడం ఏ విధంగానూ ఉపయోగకరం కాదన్నారు. అందువల్ల అకౌంటెంట్లకు నైట్ డ్యూటీలు చేయాలని ఇచ్చిన ఉత్తర్వును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా ఇప్పటికే తీవ్ర పనిభారాన్ని మోస్తున్న వర్కర్లకు కూడా నైట్ డ్యూటీలు వేయడం అన్యాయమన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వర్కర్ల పోస్టులు లేకపోవడంతో, ఉన్న వర్కర్లకే పనిభారం పెరిగి మానసిక, శారీరక అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. పనికి తగ్గ వేతనం కూడా అందడం లేదన్నారు. వారికి ఓదార్పు లేకపోగా, నైట్ డ్యూటీలు చేయమనడం బాధాకరమన్నారు. అకౌంటెంట్లకు, వర్కర్లు నైట్ డ్యూటీ చేయాలన్న ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్, పీడీఎస్యూ జిల్లా అధ్యక్షులు సురేష్, కేజీబీవీ అకౌంటెంట్లు శశికళ, మమత, రజియా, స్వరూప, హిమవర్ష, భవాని , నవనీత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్ల గ్రామంలో జోరుగా కొనసాగుతున్న అక్రమ ఇసుక వ్యాపారం

-ఆన్లైన్తో మాకేంటి...?

-మా ఇష్టం వచ్చినట్లు మేము ఎత్తుకొని అమ్ముకుంటాం

-మూసి వాగులో దిగి, సీరియల్లలో ట్రాక్టర్లు పెట్టి, అక్రమ ఇసుక దందా చేస్తున్న టేకుమట్ల లో కొందరు ఇసుకాసురులు

-ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి

-ఇంత జరుగుతున్న ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

-ఆ గ్రామంలో సుమారు 80శాతం ఇంటింటికి ఒక ఇసుక దంపు దర్శనం ఇస్తుంది

భారత శక్తి, సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 21:

సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో అక్రమ ఇసుక తవ్వకాలు జోరుగా జరుగుతున్నాయి.ఆన్లైన్ తో సంబంధం లేకుండాఇష్టానుసారంగా ఈ గ్రామంలో ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. గ్రామంలో ఎక్కడ చూసినా సుమారు 80% గృహాలలో పెద్ద ఎత్తున ఇసుక దంప్ లు దర్శనం ఇస్తుంటాయి. ఇంతే కాకుండా గ్రామంలో వందలాది డాక్టర్లు కనబడుతుంటాయి.మూసి నది నుండి నీళ్లు వస్తున్నప్పటికీ నీటిలో దిగి టెంకెలతో ఎత్తుకొని ట్రాక్టర్లలో నింపుకొని ఒకచోట డంపింగ్ చేసుకొని తమ ఇష్టం వచ్చినట్లు రేట్లు నిర్ణయించుకొని బ్లాక్లో అమ్ముకుంటున్నారు. రాత్రి



పగలు తేడా లేకుండా సమయం ఏదైనా సరే జంకు బెనుకు లేకుండా అదేదో తమ సొంత ఆస్తి అయినట్లు ఎప్పుడు పడితే అప్పుడు మూసి వాగులో దిగి ఇసుకను ఎత్తుకొని యతేచగా అమ్ముకుంటారు. పొద్దస్తమానం రాత్రివేళ ట్రాక్టర్లకు పెద్దపెద్ద మైకులు బిగించుకొని పాటలు పెట్టుకుని మరి ఇసుక వ్యాపారం ఎంజాయ్ గా కొనసాగిస్తున్నారు.ప్రభుత్వం ఆన్లైన్ సిస్టం పద్ధతి పెట్టినప్పటికీ దాన్ని ఈ గ్రామానికి చెందిన కొందరు ఇసుక అక్రమ వ్యాపారులు పట్టించుకోకపోవడం విచారకరం.ఇలా మూసి వాగు కు ఆనుకొని ఉన్న గ్రామాలు దాదాపు ఇదే అలవాటు చేసుకుని ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతున్నారు.ఈ గ్రామానికి చెందిన ఇసుక వ్యాపారస్తులు మరి ఇష్టానుసారంగా చెలరేగిపోతున్నారు.ప్రభుత్వ ఆదాయానికి ఇంతలా నష్టం వాటిల్లుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవట్లేదు అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.ఈ విషయం అందరికీ తెలిసే జరుగుతుంది తల కొంత చేతులు తడుపుకుంటూ ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.కాగా గ్రామానికి సంబంధించిన కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ఇసుకాసురులు యమ జోరుగా దర్జాగా అడ్డు అదుపు లేకుండా తమ అక్రమ వ్యాపారాన్ని చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఇసుక అక్రమ వ్యాపారాన్ని నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఇసుకను పంపించడానికి పలు రకాల ఇబ్బందులు పడుతున్నారు. ఈ సీజన్లో వర్షాలు బాగా రావడంతో హైదరాబాదులో కురిసిన వర్షాలకు మూసీ నది పూర్తిగా నిండుకుండలా కనబడుతోంది వాగులో నీటి సాంద్రత ఎక్కువగానే వస్తున్నప్పటికీ అక్రమ ఇసుక వ్యాపారస్తులు మాత్రం ఏదో ఒక విధంగా వాగులో నుండి ఇసుకను తోడేస్తున్నారు తమ జేబులు నింపుకుంటున్నారు. ఈ విషయమై స్థానిక తహసిల్దారుకు చరవాణిలో సంప్రదించగా స్పందించలేదు.రూరల్ ఎస్సై బాలు నాయక్ వివరణ... గ్రామంలో ట్రాక్టర్లు ఇష్టానుసారంగా తిరగకుండా ఇసుక అక్రమ రవాణా జరగకుండా పోలీస్ పికెటింగ్ నిర్వహించాము.వాగులోకి దిగకుండా గాతులు తవ్వించాము ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తాము.

# ఘనంగా తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్ టెక్నో-కల్చరల్ ఫెస్ట్

## పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

హైదరాబాద్ నవంబర్ 21,

ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ప్రసాద్ ఐమాక్స్లో తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్ టెక్నో-కల్చరల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, సినీ ప్రముఖులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సాంస్కృతిక ప్రతినిధులు హాజరయ్యారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఫిల్మ్ ప్రొడ్యూసర్ దిల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, సినిమాలు భాషా అడ్డంకులు లేని కళ అని, ప్రజలను ఏకం చేసే శక్తి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు నార్త్ ఈస్ట్ ప్రాంతం నుంచి వచ్చిన సినిమాలను కూడా చూడాలని సూచించారు. ఇటువంటి సాంస్కృతిక మార్పిడి బంధాలను మరింత బలపరుస్తుందని చెప్పారు.తెలుగు సినిమా పరిశ్రమ దేశంలోనే అతిపెద్ద, అత్యంత ప్రభావవంతమైన పరిశ్రమలలో ఒకటని గవర్నర్ ప్రశంసించారు.

# జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 21 (భారత శక్తి): జలసంచాయ్- జనభాగీదారీ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఇటీవలి న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా స్వీకరించినందున, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జిల్లాకు ప్రతిష్ఠాత్మకమైన అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. డిఆర్డిఓ విజయలక్ష్మిని ఎమ్మెల్యే సన్మానించి, అభినందించారు. అంతకుముందు పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు ప్రతిష్ఠాత్మక అవార్డు రావడంలో అధికారుల కృషి విలువైనదని అన్నారు. మున్ముందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లా జాతిని మరింత నిలిపేలా తోడ్పాటును అందించాలని తెలిపారు.

# మీడియా రంగంలో గిరి ప్రసాద్ సేవలు మరువలేనివి

## - జిల్లా హెచ్ఎంటీవీ స్టాఫ్ రిపోర్టర్ యోగానంద్ రెడ్డి

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 21:

పటాన్చెరువు నియోజకవర్గం హెచ్ఎంటీవీ జర్నలిస్ట్ గిరిప్రసాద్ సంస్మరణ సభను శుక్రవారం రామచంద్రపురం లోని లక్ష్మీ గార్డెన్లో నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో



నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిప్రసాద్ చిత్రపటానికి జిల్లా నియోజకవర్గ స్థాయిల్లో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో హెచ్ఎంటీవీ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ యోగానంద మాట్లాడుతూ... గత 20 ఏళ్లుగా మీడియా రంగంలో విధులు నిర్వహిస్తున్న గిరిప్రసాద్ గుండెపోటుతో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. తమ సంస్థ హెచ్ఎంటీవీ లో పనిచేస్తు మృదుస్వభావిగా, మీడియా రంగంలో గిరిప్రసాద్ అజాతశత్రువుగా పేరు తెచ్చుకోవడం అసాధారణం అన్నారు. మీడియా రంగానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. తోటి మిత్రుడు లేని లోటు ఎవరు తీర్చలేరని గిరి ప్రసాద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టులు పటాన్చెరువు నియోజకవర్గ జర్నలిస్టులు రాజకీయ పోలీసు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ అధినేత పరంజ్యోతికి నీసా ఇంటర్నేషనల్ లైఫ్టైమ్ ఎడ్యుకేషనల్ అవార్డ్ 2025



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)నవంబర్21:

వరంగల్ ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ అధినేత డాక్టర్ జె.ఎస్.పరంజ్యోతికి, ఆసియాలో అతిపెద్ద విద్యా%-%నైపుణ్య ప్రదర్శన కాన్ఫరెన్స్ డిడాక్ ఇండియా 2025 కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మకమైన నీసా ఇంటర్నేషనల్ లైఫ్టైమ్ ఎడ్యుకేషనల్ అవార్డ్ 2025 ప్రదానం చేశారు.ఈ పురస్కారాన్ని 20 నవంబర్ 2025న న్యూఢిల్లీలోని యశోభూమి (ఐ.ఐ.సీ.సీ) వేదికపై నిర్వహించిన డిడాక్ ఇండియా 2025లో, ఎడ్యుకేషన్ వరల్డ్ ఫోరం (ఇంగ్లాండ్%-%యూకే) చైర్ డొమినిక్ సావేజ్, డా. ఎన్.పి. సింగ్ (ఐఏఎస్ రిటైర్డ్) నీసా అధ్యక్షుడు డాక్టర్ కుల్భూషణ్ శర్మ సంయుక్తంగా ప్రదానం చేశారు.ఈ అవార్డు ద్వారా నీసా %-% నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ డిడాక్ ఇండియా,డాక్టర్ పరంజ్యోతి దీర్ఘకాలిక సేవాభావం, దూరదృష్టి నాయకత్వం, విద్యారంగంలో చేసిన వినూత్న మార్పులు,వేలాది మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసిన అత్యుత్తమ విద్య సేవలను గౌరవించాయని తెలిపారు.డిడాక్ ఇండియా 2025లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు,పాలసీ మేకర్స్,పరిశోధకులు, టెక్నాలజీ ఆవిష్కర్తలు విద్యారంగ నాయకులు కలిసి, భవిష్యత్ విద్య, నైపుణ్యాలు,కొత్త సాంకేతికతలపై చర్చించారు.ఈ అంతర్జాతీయ వేదికపై డాక్టర్ పరంజ్యోతికి లభించిన గౌరవం, తెలంగాణా విద్యా నాయకత్వం అంతర్జాతీయ స్థాయిలో సాధించిన ఎదుగుదలను ప్రతిబింబిస్తుందన్నారు.

ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ నీసా డిడాక్ ఇండియా గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫ్రాటర్నిటీకి ధన్యవాదాలు తెలుపుతూ,సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం ఈ గౌరవాన్ని ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు అంకితం చేశారు.

# మతిభ్రమించి మాట్లాడుతున్న బడే నాగజ్యోతి: మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి

ములుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (భారత శక్తి) : బి.ఆర్.ఎస్.పార్టీ ములుగునియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి సోయి తప్పి, మతి భ్రమించి మాట్లాడుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేటీఆర్ ని విచారణ నిమిత్తం పిలిస్తే కాంగ్రెస్, బీజేపీలు కలిసి కుట్రలు పన్నుతున్నాయని అనడం హాస్యాస్పదం...చట్టం తన పని తను చేసుకుపోతుంది, కేటీఆర్ ఈ ఫార్ములా ఈ కార్ రేసు కేసులో అక్రమాలు చేశాడా, అవినీతి చేశాడా అనేది విచారణ చేస్తేనే కదా తెలిసేదని పేర్కొన్నారు.ఆ మాత్రం సోయి లేకుండా నాగజ్యోతి ఏది పడితే అది మాట్లాడడం సిగ్గు చేటు,కుట్రలు, కుతంత్రాలు చేసేదే బి.ఆర్.ఎస్.పార్టీ ఆ పార్టీకి కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతికత లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజానాయకుడు ప్రజా సంక్షేమం కోసం తప్ప రేవంత్ రెడ్డి కక్ష్యలు సాధించే వ్యక్తిత్వం తనది కాదని తెలంగాణ బ్రాండ్ ఇమేజిని పెంచాలంటే ఫార్ములా ఈ కార్ రేసు అవసరమా.. కేవలం అవినీతి చేయడానికే ఫార్ములా ఈ కార్ రేసును తెలంగాణ రాష్ట్రంలో పెట్టించారని ఆమె విమర్శించారు.దొరల రాజ్యంలో పేదలు చదివి ఉద్యోగాలు చేసిన నచ్చదు కదా అందుకే మెగా డీఎస్సీ గ్రూపు పోటీ పరీక్షలు లేకుండా, ఉద్యోగ నోటిఫికేషన్లు లేకుండా పాలించారని పేర్కొన్నారు.నోటికి ఏది వస్తే అది మాట్లాడతా అంటే రాజకీయ భవిష్యత్తు కోల్పోతావని



ఆమె హెచ్చరించారు.ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలపై పోరాడి సీతక్క ప్రజానాయకురాలు అయ్యారునువ్వు ఏది పడితే అది మాట్లాడతా అంటే ఊరుకునే ప్రసక్తి లేదు...ఖబర్దార్ నాగజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, గురించి కాంగ్రెస్ పార్టీ పై మాట్లాడే అర్హతే లేదు, నీ స్థాయిని మరిచి మాట్లాడడం ఇకనైనా మానుకో వారిని రేగ కళ్యాణి అన్నారు.

# అయ్యప్ప మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 21 :సంగారెడ్డి జిల్లా కంది మండలం ఇంద్రకరణ్ గ్రామంలో కన్య స్వాములు బుర్ర ప్రవీణ్, పుర్ర నవీన్ స్వాముల ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఉదయం ప్రారంభమైన పూజా కార్యక్రమాలు వేదఘోషాలతో, సంప్రదాయ మంత్రోచ్చారణల మధ్య ఘనంగా సాగాయి.ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్ద్రాన్ని పెంపొందిస్తాయని చెప్పారు.ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ని నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.



ఈ.కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి,చింత సాయినాథ్ ,ఆర్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్ , నర్సన్న, పుర్ర నారాయణ యాదవ్, పుర్ర మహిపాల్ యాదవ్, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికల్లో ఓటర్లకు అన్ని సౌకర్యాలను సమయానికి సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 21: గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు %-% 2025 కోసం జిల్లాలోని వివిధ ఎన్నికల కార్యకలాపాలకు నోడల్ అధికారులను నియమిస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ %ు% జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు శిక్షణ, రవాణా, భద్రత, మౌలిక వసతులు, కమ్యూనికేషన్, వ్యయ పర్యవేక్షణ వంటి కీలక విభాగాలకు సంబంధిత అధికారులు నోడల్ అధికారులుగా నియమితులయ్యారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ లతో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితాల పరిశీలన, పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, ర్యాంపులు ఇతర సౌకర్యాలను సమయానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్ నాథ్

## -శబరీష్ మహబూబాబాద్ ఎస్పీగా బదిలీ

ములుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ 21( భారత శక్తి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐపీఎస్ బదిలీల్లో భాగంగా ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రాంనాథ్ రానున్నారు. ప్రస్తుతం ఆయనమహబూబాబాద్ ఎస్పీగా పనిచేస్తుండగా అక్కడికి ములుగు ఎస్పీ శబరీష్ ను బదిలీ చేశారు. అదేవిధంగా ములుగు జిల్లాఏటూరునాగారం ఎస్డీపీవోగా పనిచేస్తున్న అడిషనల్ ఎస్పీ శివం



ఉపాధ్యాయను ములుగు అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) గా హెడ్ క్వార్టర్స్ కు బదిలీ చేశారు. ఈ నియామకంతో ఒక్కసారిగా జిల్లా ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. అయితే ములుగు జిల్లా మేడారంలోని వనదేవతలు సమ్మక్క సారలమ్మల మహాజాతర 2026లో జనవరి 28 నుంచి 31వరకు నిర్వహించనుండగా జాతర అనుభవం ఉన్న ఎస్పీని ములుగుకు బదిలీ చేసినట్లు తెలుస్తోంది.

# ఎస్పీ శబరీష్ కు నిరాశే ఎదురైంది

ములుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (భారత శక్తి) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క, సారలమ్మ వనదేవతల మహా జాతరను ఒక్క సారైన తమ చేతుల మీదుగా జరిపించడాన్ని ఐపీఎస్ అధికారులు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారు. రెండు సార్లు అవకాశం దక్కించుకున్న వారూ ఉన్నారు. 2024 జాతరలో అన్నీ తానై వ్యవహరించిన శబరీష్ 2026 జాతరకు ముందే



బదిలీకి సిద్ధం చేశారు. మాస్టర్ ప్లాన్ తో కొత్త హంగులు అద్దుకుంటున్న తరుణంలో నూతనంగా రోడ్లు, పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు చేయిస్తున్నారు. అయితే అరుదైన అవకాశానికి అడుగు దూరంలో జాతరకు రెండు నెలల ముందు బదిలీ కావడంతో, ఓ రకంగా ఐపీఎస్ 2017 బ్యాచ్ కి చెందిన శబరీష్ కు నిరాశే ఎదురైంది.

# వ్యక్తులు ముఖ్యం కాదు, వ్యవస్థ శాస్వితం..!

## -ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పీఏసీ) చైర్మన్ కూన రవికుమార్

కడప, నవంబర్ 21(భారత శక్తి ): వ్యక్తులు ముఖ్యం కాదు, వ్యవస్థ మాత్రమే శాస్వితమైనదని.. ప్రభుత్వ బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పీఏసీ) చైర్మన్ కూన రవికుమార్ హితవు పలికారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పీఏసీ) చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో చైర్మన్ తోపాటు ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, పామర్ల ఎమ్మెల్యే కుమార రాజా వర్మ, కాంట్రాక్టర్ ఇసాక్ భాష, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, అసిస్టెంట్ సెక్రెటరీ నాగమునెయ్య హాజరయ్యారు.ఈ సమావేశంలో ప్రాధానంగా యోగి వేమన విశ్వ విద్యాలయం, వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ %ు% ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఐఐఐటి ఇడుపుల పాయ), రాయలసీమ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్, కడప స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్, పులివెందుల ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా), కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా), ఏపీ టూరిజం వైఎస్ఆర్ కడప రీజియన్, ఏపీ సెంటర్ ఫర్ అడ్వాన్స్ రీసెర్చ్ ఆన్ లైవ్ స్టాక్ లిమిటెడ్ (ఎపి కార్ల్) సంస్థల నిర్వహణ, అభివృద్ధి, పురోగతిపై చైర్మన్ కూనా రవికుమార్ క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా.. పీఏసీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ... వైఎస్ఆర్ కడప జిల్లా విద్యా సాంకేతిక పారిశ్రామిక మౌలిక అభివృద్ధిలో పురోగమనం వైపు అడుగులేస్తుండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మరోవైపు ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో పురోగమనంలో జిల్లా ముందంజలో వున్నా.. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఇంకా సంతృప్త స్థాయిలో అన్ని అంశాల్లో జిల్లాలో అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వ్యక్తికి, ప్రతి సంస్థకు, వ్యవస్థకు ఆర్థిక క్రమశిక్షణ ఎంతో ముఖ్యం అని గుర్తు చేస్తూ.. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను, సౌలభ్యాలను, నిధులను సక్రమంగా ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ అధికారులు కీలక బాధ్యత వహించాలని సూచించారు. జిల్లాలో చాలా వరకు అభివృద్ధి పనులు అసంపూర్తిగానే ఉన్నాయని, సంబందిత శాఖల అధికారులు తమ సొంత ఇంటిని ఎంత ఉత్సాహంగా చక్కదిద్దుకుంటారో.. అంతే బాధ్యతగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు




చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల అమలుతో రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పారిశ్రామిక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో అత్యుత్తమ గుర్తింపును తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు.. అదే ఆశయంతో రాష్ట్రంలో.. వైఎస్ఆర్ కడప జిల్లాకు కూడా ప్రత్యేక గుర్తింపు, ఆదరణ తీసుకురావాలన్నారు. జిల్లా అభివృద్ధి లక్ష్య సాధనలో.. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పీఏసీ) తరపున తమవంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవడంలో, అకడమిక్, నూతన అధ్యయన పరిశోధనలో రాష్ట్రంలో ప్రత్యేక స్థానాన్ని, గుర్తింపు పొందుతున్న యోగివేమన యూనివర్సిటీ.. శాస్త్ర సాంకేతిక పరిశోధనలు, లలిత కళల అభివృద్ధికి మరించ ప్రాచుర్యం రావాలాన్నారు.డా. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో వివిధ విభాగాల్లో నిర్వహిస్తున్న సర్టిఫికెట్, డిప్లమా, అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆర్జీయూకేటి లో కేవలం 6 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ బి.టెక్ కోర్సులు మాత్రమే కాకుండా టెక్నాలజీకి సంబంధించి సర్టిఫికెట్ కోర్సులను కూడా నిర్వహిస్తే.. యూనివర్సిటీ ఆర్థికంగా పరిపుష్టి సాధించడంతో పాటు, చాలా మందికి సాంకేతిక నైపుణ్య సామర్థ్యం. కూడా అందుతుందని సూచించారు. అలాగే విద్యార్థులు ఎక్కువ శాతం డిగ్రీ తర్వాత వెంటనే పీజీ కోర్సులను చేస్తున్నారని.. తద్వారా క్షేత్రస్థాయిలో అవగాహన లేకపోవడంతో పోస్టు గ్రాడ్యుయేషన్ స్థాయిలో సబ్జెక్టుపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోలేక పోతున్నారన్నారు. ఏ డిగ్రీ అయినా సరే.. అండర్ గ్రాడ్యుయేషన్ తర్వాత రెండు మూడు సంవత్సరాలు ఉద్యోగం చేసిన తర్వాతే పీజీ చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు.పాడా ఆధ్వర్యంలో ఎపి టూరిజం నిధులతో నిర్మించిన భవనాన్ని పరిశీలించి... జిల్లా యంత్రాంగం ప్రభుత్వ హ్యాండోవర్ చేసుకోవాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. అలాగే.. పార్నపల్లె సీబీఆర్ రిజర్వాయర్ వద్ద నూతనంగా నిర్మించి.. ఇరిగేషన్ శాఖకు అప్పగించిన ఎపి టూరిజం భవనాన్ని తిరిగి పర్యాటక శాఖ తిరిగి స్వాధీనం చేసుకోవాలని, ఆ దిశగా జిల్లా కలెక్టర్ కు ఫైల్ పెట్టాలని పీయూసీ చైర్మన్ సూచించారు.రపంచ ప్రఖ్యాతిగాంచిన గండికోట మనంజిల్లాలో ఉండడం మన అదృష్టంగా చెప్పవచ్చన్నారు. ప్రపంచ పర్యటక మ్యాపులో గండికోటకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావడం మన బాధ్యత అన్నారు. అంతేకాకుండా.. పర్యటక పరంగా జిల్లాలో అపారమైన వనరులు ఉన్నాయని ప్రభుత్వ సహకారంతో జిల్లా యంత్రాంగం సమర్ధవంతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.''కుడా'' ఆధ్వర్యంలోని జిల్లాలోని మున్సిపాలిటీల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మధ్యతరగతి, ఉన్నత శ్రేణి వర్గాలకు చెందిన వారికి అందిస్తున్న హౌసింగ్ సొసైటీల అభివృద్ధి పనులను అన్ని స్థాయిల్లోనూ వేగవంతం చేయాలన్నారు.ఏపీ సెంటర్ ఫర్ అడ్వాన్స్ రీసెర్చ్ ఆన్ లైవ్ స్టాక్ లిమిటెడ్ (ఎపి కార్ల్) సంస్థలో అడ్వాన్సుడ్ రీసెర్చ్ ల్యాబ్ సదుపాయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాల్సిన.. అవసరం ఉందన్నారు. సీసీఎండి అథారిటీ అందించిన ప్రమాణికాల మేరకు నిర్వహణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. రెండు రోజులుగా జిల్లాలో పర్యటించిన కమిటీకి జిల్లా స్థితిగతులపై పూర్తి అవగాహన కలిగిందని, ఇప్పటివరకు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నా.. కూడా మరింత పురోభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అన్ని శాఖల్లో విధిగా ఆడిటింగ్ జరగాలన్నారు. జిల్లా అభివృద్ధికి కావాల్సిన అన్ని వనరులు ఉన్నాయని, అధికారులు పూర్తి బాధ్యత తీసుకుంటే... జిల్లాకు అన్నీ సమకూరినట్లే అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ రాజశేఖర్, డా. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విసి ఆచార్య జీ. జయరామిరెడ్డి, ఆర్జీయూకేటి ఇంచార్జి విసి ఆచార్య విజయ్ కుమార్, ఎపి కార్ల్ సీఈవో శ్రీనివాస ప్రసాద్, టూరిజం ఆర్ డి రమణ కుమార్, సిపిఓ హాజమతయ్య, కడప ఆర్డిఓ జాన్ ఇర్విన్, కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

## నిప్పులు చెరిగిన స్టార్క్..
# 172 పరుగులకు ఇంగ్లాండ్ ఆలౌట్



యాషెస్ సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా మొదటి టెస్ట్‌లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో ఆసీస్ బౌలర్లు విజృంభించారు. దీంతో ఇంగ్లాండ్ 172 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో ఓలీపోప్ (46), హ్యారీ బ్రూక్ (52) మాత్రమే రాణించారు. జెమీ స్మిత్ (33), బెన్ డకెట్ (21) ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. మొదట టాస్ గెలిచిన ఇంగ్లాండ్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఆరంభంలోనే ఇంగ్లిష్ జట్టుకు షాక్ తగిలింది. మిచెల్ స్టార్క్ (0.6) బౌలింగ్‌లో ఓపెనర్ జాక్ క్రాలీ.. ఉస్మాన్ ఖవాజాకు క్యాచ్ ఇచ్చి డకౌట్‌గా వెనుదిరిగాడు. తర్వాత బెన్ డకెట్ (21), జోరూట్ (0) వికెట్లను కూడా స్టార్క్ తీసుకున్నాడు. దీంతో 39 పరుగులకే ఇంగ్లాండ్ మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అనంతరం ఓలీపోప్, హ్యారీ బ్రూక్, జెమ్మీ స్మిత్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కానీ మిచెల్ స్టార్క్ విజృంభణతో ఇంగ్లాండ్ జట్టు 32.5 ఓవర్లలో 172 పరుగులకే ఆలౌటైంది. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 7, బ్రెండన్ డొగ్గెట్ 2, గ్రీన్ 1 వికెట్ తీసుకున్నారు.




## సోషల్ మీడియా ప్రభావానికి గురి కావొద్దు
# వేలంను ఆపేయండి
### : రిచా ఘోష్‌కు సానియా మీర్జా సూచన



ఆరుసార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్‌గా నిలిచిన సానియా మీర్జా, భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యురాలు రిచా ఘోష్‌కు సోషల్‌మీడియా గురించి ఒక సలహా ఇచ్చారు. బెంగళూరు టెక్ సమ్మిట్ 2025 దీనికి వేదికైంది. 'రిచా ఘోష్ ఇంకా యువ క్రీడాకారిణి. ప్రస్తుతతరం ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాను చూస్తోంది. కానీ మా రోజుల్లో ఎక్కువగా వార్త పత్రికల పైనే ఆధారపడేవాళ్లం. ఎప్పుడైతే ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిందో అప్పటినుంచి వ్యక్తిగత జీవితాల మీద ఫోకస్ పెరిగింది. ఏదైనా మ్యాచ్ ఓడిపోతే.. ముందురోజు డిన్నర్‌కు వెళ్లడం వల్లే ఇలా జరిగిందంటూ లేనిపోని కథనాలు అల్లేవారు' అని సానియా మీర్జా వాపోయారు. 'అయితే.. నేను ఇలాంటి వాటిని పెద్దగా పట్టించుకోను. నాకు ఇవన్నీ హాస్యాస్పదంగా అనిపించేవి. ఒక్కసారి కూడా క్రికెట్ బ్యాట్, టెన్నిస్ రాకెట్, బాక్సింగ్ గ్లౌవ్స్ తమ చేత్తో తాకనివారు కూడా క్రీడాకారుల గురించి అలా అనడం నాకు నవ్వు తెప్పించేది. నాకు వాళ్లను చూస్తే చిరాకు కంటే, జాలి కలిగేది. ఎందుకంటే.. వారి జీవితంలో ఆనందంగా లేనివారే, ఇలా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వారిపై బురద చల్లే ప్రయత్నం చేస్తారు. మంచైనా, చెడైనా, దేన్నైనా సరే.. మన మనసులోకి తీసుకోవద్దు. ముఖ్యంగా సోషల్ మీడియా ప్రభావం మన మీద ఉండకుండా చూసుకోవాలి. దానికి అసలు అంతగా ప్రాధాన్యం ఇవ్వకూడదు' అని సానియా మీర్జా, రిచాఘోష్‌కు సూచించారు. 'నిజాయతీగా చెప్పాలంటే.. మొదట్లో మహిళల క్రికెట్‌కు అంత ఆదరణ ఉండేది కాదు. అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో ఉండేవారు కాదు. కానీ ప్రస్తుతం పరిస్థితులు మారాయి. పొగిడేవారితో పాటు విమర్శించేవారూ పెరుగుతారు. అందుకే నేను పాజిటివ్ విషయాల పైనే దృష్టిపెట్టేందుకు ప్రయత్నిస్తా' అని రిచా ఘోష్ అన్నారు.

## ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ తొలి సెమీస్..
# సూపర్ ఓవర్‌లో ఓడిన భారత్ ఏ



దోహా: ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో బంగ్లాదేశ్ ఏ, భారత్ ఏ మధ్య చివరి బంతి వరకూ ఉత్కంఠగా సాగిన సెమీ ఫైనల్స్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. 195 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియా ఏ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగులు చేసింది. సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ ఏ తొలి రెండు బంతుల్లో పరుగులేమీ చేయకుండా రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో ఆలౌట్ అయ్యింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్‌కు ఒక్క పరుగు వైడ్ రూపంలో రావడంతో విజేతగా నిలిచి ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. అంతకుముందు ఇండియా ఏ ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్యా (44), వైభవ్ సూర్యవంశీ (38) ధాటిగా ఇన్నింగ్స్‌ను ఆరంభించగా.. మధ్యలో జితేశ్ శర్మ (33), నేహాల్ వధేరా (32) రాణించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ ఏ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. ఓపెనర్ రెహ్మాన్ సోహాన్ 65, మెహెరోబ్ 48, జీషాన్ ఆలం 26 పరుగులతో రాణించారు. గుర్జప్‌నీత్ సింగ్ 2 వికెట్లు తీయగా.. హర్ష్ దూబే, సుయాశ్ శర్మ, రమణ్‌దీప్ సింగ్, నమన్ ధీర్ తలో వికెట్ తీశారు.




# డిజిటల్ గోల్డ్ నియంత్రించబోం.. సెబీ చీఫ్ క్లారిటీ



దిల్లీ: డిజిటల్ గోల్డ్/ ఇగోల్డ్ ఉత్పత్తులను తమ నియంత్రణ పరిధిలోకి తీసుకురాబోమని సెబీ ఛైర్మన్ తుహిన్‌కాంత పాండే తెలిపారు. రీట్స్, ఇన్విట్స్ 2025 కాన్‌క్లేవ్ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మ్యూచువల్ ఫండ్స్ అందించే ఈటీఎఫ్‌లు, గోల్డ్ సెక్యూరిటీల్లో మాత్రమే బంగారానికి సంబంధించిన పెట్టుబడులు పెట్టాలని సూచించారు. ఇతర పెట్టుబడులను తాము నియంత్రించబోమని తెలిపారు. సెబీ తాజా హెచ్చరికల నేపథ్యంలో డిజిటల్ గోల్డ్ పరిశ్రమ వర్గాలు తమను కూడా నియంత్రణ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. దీంతో సెబీ చీఫ్ స్పష్టతనిచ్చారు.

**సెబీ ఏం చెప్పింది?**

బంగారం ధర పరుగులు పెడుతుండడంతో ఇందులో పెట్టుబడి పెట్టాలనుకునే వారు ఇతర మార్గాల కోసం చూస్తున్నారు. ఈ సమయంలోనే చాలామందిని డిజిటల్ గోల్డ్ ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే వెబ్‌సైట్లు, యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. చెల్లింపుల సేవలను అందిస్తున్న సంస్థలూ వీటిని తీసుకొచ్చాయి. తక్కువ మొత్తంతోనూ బంగారంలో మదుపు చేసేందుకు ఇవి అవకాశం ఇస్తుండటంతో ఎంతోమంది మదుపు చేస్తున్నారు. వెసులుబాటు మాట ఎలా ఉన్నా.. డిజిటల్ గోల్డ్ పథకాలు అత్యంత నష్టభయంతో కూడుకున్నవని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ మదుపరులకు హెచ్చరిక జారీ చేసింది. ఇవేవీ తమ నియంత్రణ పరిధిలోకి రావని, అందువల్ల పెట్టుబడిదారులకు ఎలాంటి రక్షణ ఉండదని స్పష్టం చేసింది. ఒకవేళ ఆ సంస్థ/యాప్‌ను మూసేసినా, దివాలా తీసినా మదుపరుల సొమ్ముకు నష్టం వాటిల్లుతుందని నోటిఫికేషన్ జారీ చేసింది.

## 122 రైల్వేస్టేషన్లలో
# స్విగ్గీ 'ఫుడ్ ఆన్ ట్రైన్' సేవలు




ముంబయి: స్విగ్గీ తన 'ఫుడ్ ఆన్ ట్రైన్' సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా 122 స్టేషన్లలో ఈ సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. ప్రయాణికుల నుంచి మంచి స్పందన రావడంతో ఈ సేవలను మరిన్ని స్టేషన్లకు విస్తరించినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు 24 గంటల ముందే ఇచ్చే ప్రీఆర్డర్ సదుపాయాన్ని ఇప్పుడు 96 గంటలకు.. అంటే 4 రోజులకు పెంచింది. దీంతో కస్టమర్లు ప్రయాణానికి ముందే తమకు నచ్చిన ఆహారాన్ని ఆర్డర్ చేసుకోవచ్చని స్విగ్గీ తెలిపింది. కొత్తగా ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం, తమిళనాడులో మధురై, రాజస్థాన్‌లో అల్వార్, కేరళలో కోజికోడ్, ఒడిశాలో ఖుర్దా రోడ్, కర్ణాటకలో యశ్వంత్‌పుర్, ఉత్తర్‌ప్రదేశ్‌లో గోండా తదితర స్టేషన్లను చేర్చారు. ఇటీవల పండగ సీజన్‌లో ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభించిందని కంపెనీ తెలిపింది. '122 స్టేషన్ల వరకు మా నెట్‌వర్క్ పెంచడంతో పాటు ప్రీబుకింగ్ విండోను 4 రోజులకు పెంచాం. దీంతో ప్రయాణికులు ముందుగానే ప్లాన్ చేసుకుని స్థానిక రుచులను ఆనందించే ఆస్కారం ఉంటుంది' అని స్విగ్గీ ఫుడ్ స్ట్రాటజీ, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, కొత్త ఆవిష్కరణల వైస్ ప్రెసిడెంట్ దీపక్ మాలో ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏడాది దాటితే గ్రాట్యుటీ..
# ఐటీ ఉద్యోగులకు 7వ తేదీలోపే శాలరీ!



ఉద్యోగుల సంక్షేమం, భద్రతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక స్మృతులను తీసుకొచ్చింది. పాత 29 చట్టాల స్థానంలో వీటిని రూపొందించింది. వీటిని శుక్రవారం నోటిఫై చేసిన కేంద్రం తక్షణమే అమల్లోకి వస్తున్నట్లు ప్రకటించింది. ఈ సంస్కరణలు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, సమాన వేతనాలు, మహిళా సాధికారతతో పాటు, అసంఘటిత రంగ కార్మికులకు ముఖ్యంగా గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ కార్మికులకు రక్షణ కల్పించడంలో మైలురాయిగా నిలవనున్నాయి.

* ఉద్యోగులందరికీ నియామక పత్రం తప్పనిసరి. దీంతో ఉద్యోగ భద్రత, పారదర్శకత, స్థిరమైన ఉపాధికి లిఖితపూర్వక హామీ
* గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులు సహా ఉద్యోగులందరికీ సామాజిక భద్రత (PF, ESIC, బీమా మొదలైనవి)
* ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు (FTE) శాశ్వత ఉద్యోగులతో సమానంగా అన్ని ప్రయోజనాలు
* FTEలకు ఐదేళ్లకు బదులుగా కేవలం ఒక సంవత్సరం సర్వీస్ పూర్తయిన తర్వాతే గ్రాట్యుటీకి అర్హత
* అందరి కార్మికులకు కనీస వేతనం చట్టబద్ధమైన హక్కు
* యజమానులు సకాలంలో వేతనాలు చెల్లించడం తప్పనిసరి. ఐటీ ఉద్యోగులకు ఏడో తేదీలోపు చెల్లింపులు
* బీడీ, సిగరెట్లు, మైనింగ్ పరిశ్రమల్లో పనిచేసేవారికి 8 నుంచి 12 గంటల వరకు పనిచేయొచ్చు. వారానికి 48 గంటలు మించొద్దు. 30 రోజుల పని పూర్తి చేసుకుంటే బోనస్‌కు అర్హత
* 40 ఏళ్లు పైబడిన ఉద్యోగులందరికీ యాజమాన్యాలు ఉచిత వార్షిక వైద్య పరీక్షలు అందించడం తప్పనిసరి
* సమాన పనికి సమాన వేతనం తప్పనిసరి. ట్రాన్స్‌జెండర్ సహా లింగ వివక్ష చట్టబద్ధంగా నిషేధం
* సాధారణ పని గంటలు దాటి పనిచేస్తే రెగ్యులర్ వేతనానికి రెట్టింపు చెల్లించాలి.
* రాత్రి షిఫ్టుల్లో, అన్ని రకాల పనుల్లో (అండర్‌గ్రౌండ్ మైనింగ్ సహా) పనిచేయడానికి మహిళలకు అనుమతి. అవసరమైన భద్రతా చర్యలు, వారి సమ్మతి తప్పనిసరి
* మహిళా ఉద్యోగుల కుటుంబంలో అత్తమామలకు చోటు. తద్వారా 'డిపెండెంట్ కవరేజ్' పెరుగుతుంది.
* గిగ్ వర్క్, ప్లాట్‌ఫామ్ వర్క్, అగ్రిగేటర్స్‌కు చట్టంలో మొదటిసారిగా నిర్వచనం
* అగ్రిగేటర్లు (Uber, Swiggy వంటి సంస్థలు) తమ వార్షిక టర్నోవర్‌లో 1-2% (కార్మికులకు చెల్లించే మొత్తంలో 5% వరకు) సామాజిక భద్రత నిధికి కేటాయించడం తప్పనిసరి
* ఆధార్‌లింక్డ్ యూనివర్సల్ అకౌంట్ నంబర్ (UAN) ద్వారా సామాజిక భద్రత ప్రయోజనాలు రాష్ట్రాల మధ్య వలసలతో సంబంధం లేకుండా పూర్తిగా పోర్టబుల్‌గా ఉంటాయి.

# సినిమా

# మిస్ యూనివర్స్‌గా ఫాతిమా

**బ్యాంకాక్:** ఈ ఏడాది విశ్వ సుందరి కిరీటం మెక్సికో భామ దక్కించుకుంది. థాయ్‌లాండ్ నోంతబురి వేదికగా జరిగిన మిస్ యూనివర్స్2025 పోటీల్లో మిస్ మెక్సికో ఫాతిమా బాష్ విజేతగా నిలిచింది. మాజీ సుందరి డెన్మార్క్ భామ విక్టోరియా కెజార్ హెల్విగ్.. ఫాతిమాకు అందాల కిరీటం తొడిగింది.. ఇక తొలి రన్నరప్‌గా థాయ్‌లాండ్‌కు చెందిన ప్రవీనర్ సింగ్, రెండో రన్నరప్‌గా వెనెజువెలాకు చెందిన స్టిఫానీ అబాసలీ నిలిచారు. మరోవైపు ఈ పోటీల్లో భారత్ కు మరోసారి నిరాశే ఎదురైంది. రాజస్థాన్‌కు చెందిన మణికా విశ్వకర్మ.. స్విమ్‌సూట్ రౌండ్‌తో టాప్ 30 వరకు పరిమితమైంది.. టాప్ 12లోకి అడుగు పెట్టలేకపోవడంతో ఈ ఏడాది భారత్‌కు అందాల కిరీటం చేజారింది.ఇక ఈ పోటీల్లో వివిధ దేశాల నుంచి మొత్తం 100 మందికి పైగా పాల్గొన్నారు. టాప్12లోకి చిలీ, కొలంబియా, క్యూబా, మెక్సికో, ప్యూర్టో రికో, వెనిజులా, థాయిలాండ్, ఫిలిప్పీన్స్, మాల్టా, చైనా, గ్వాడెలోప్, కోట్ డి ఐవరీ దేశాల కంటెస్టెంట్లు అర్హత సాధించారు. స్టీవ్‌బైర్న్‌హోస్ట్‌గా వ్యవహరించగా.. థాయ్ గాయకుడు జెఫ్‌సాచుర్ ప్రదర్శన హైలైట్‌గా నిలిచింది.







# అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు

**వ్యాపార స్థలం తక్కువ చూపిస్తూ భారీగా ట్యాక్స్ ఎగవేత**

**పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలని జీహెచ్ఎంసీ హెచ్చరిక**

అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు జీహెచ్ఎంసీ బిగ్ షాక్ ఇచ్చింది. ట్రేడ్ లైసెన్స్ ఫీజుకు సంబంధించి వాటికి నోటీసులు జారీ చేసింది. ఈ రెండు స్టూడియోలు ట్రేడ్ లైసెన్స్ ఫీజు తక్కువ చెల్లిస్తున్నట్లు బల్దియా గుర్తించింది. అలాగే వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా పన్నుల ఎగవేతకు పాల్పడినట్లు బయటపడింది. దీంతో పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలని హెచ్చరిస్తూ రెండు స్టూడియోలకు అధికారులు నోటీసులు పంపారు. కాగా అన్నపూర్ణ సంస్థ ₹11.52 లక్షలు చెల్లించాల్సి ఉండగా కేవలం ₹49 వేలు చెల్లిస్తోందని, రామానాయుడు సంస్థ ₹2.73 లక్షలకి గాను ₹7,614 కడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉమ్మడి ఏపీ ఏర్పాటు తర్వాత సినీ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం అన్నపూర్ణ స్టూడియోకు 1976లో భూమి కేటాయించిన విషయం తెలిసిందే. బంజారా హిల్స్ ప్రాంతంలో సుమారు 22 ఎకరాల భూమిని కేటాయించారు. తరువాతి కాలంలో పద్మాలయ స్టూడియోకు, 1989లో రామానాయుడు స్టూడియోకు 7.5 ఎకరాలూ కేటాయిస్తూ ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయి.

# ఇద్దరిలో ఎవరు?



బాలీవుడ్‌లో రైడ్ ఫ్రాంచైజీ ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన రెండు భాగాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అజయ్ దేవగణ్ ఫర్ఫార్మెన్స్.. రాజ్‌కుమార్ గుప్తా మేకింగ్ ఈ సినిమాకు నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లాయి. అప్పటి నుంచి రైడ్ 2 ఎప్పుడంటూ సోషల్ మీడియా వేదికగా అభిమానులు అడుగుతూనే ఉన్నారు. స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించి ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు స్పీడ్‌గా జరుగుతున్నాయి. చాలా వరకు పాత టీమ్‌తోనే ముందుకెళ్లనున్నారు. ఇందులో అజయ్ దేవగణ్ ఇన్‌కంట్యాక్స్ పాత్రలోనే కనిపించనున్నాడు. ఇక ఆయనకు జీడీగా మొదటి భాగంలో ఇలియానా, రెండో భాగంలో వాణీ కపూర్ నటించారు. ఇక మూడో భాగంలో హీరోయిన్ ఎవరనే విషయం ఆసక్తికరంగా మారింది.



# 'ది రాజా సాబ్'.. రెబల్ అప్‌డేట్ వచ్చేసింది

ప్రభాస్ అభిమానులకు 'ది రాజాసాబ్' గుడ్ న్యూస్ చెప్పింది. ఇందులోని ఫస్ట్ సింగిల్ విడుదల తేదీని ప్రకటించింది. ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' . భారీ అంచనాల మధ్య రానున్న ఈ మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నిర్మాణసంస్థ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'రెబల్ సాబ్'ను నవంబర్ 23న విడుదల చేయనున్నట్లు వెల్లడిస్తూ ఓ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ , సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. తాజాగా విడుదలైన పోస్టర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు. విజువల్ ట్రీట్‌గా ఈ పాట ఉండనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరి 9న ఈ రాజాసాబ్ థియేటర్‌లలో సందడి చేయనున్నాడు.

# అంతకు మించి ఏమీ చెప్పలేను



'అభిమానం అనేది చాలా గొప్ప ఎమోషన్. ఎలాంటి బంధం లేకుండా ఓ పరిచయం లేని వ్యక్తిని ప్రేక్షకులు అంతలా ఎలా అభిమానిస్తారనిపించేది. 'ఆంధ్ర కింగ్ తాలూకా' కథ విన్నాక ఆ ప్రశ్నకు సమాధానం దొరికింది'' అంది నటి భాగ్యశ్రీ బోర్సే. ఆమె.. రామ్ పోతినేని జంటగా నటించిన ఈ సినిమాని పి.మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఈ చిత్రం ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే భాగ్యశ్రీ గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ ''నేను ఉత్తరాది నుంచి తెలుగులోకి వచ్చినప్పుడు ఇక్కడి ప్రేక్షకులు ఒక స్టార్‌ని ఇంత గొప్పగా ఎలా ఆరాధిస్తారో.. ప్రేమిస్తారో ప్రత్యక్షంగా చూశాను. ఈ కథలో అలాంటి ఓ అంశం ఉంది. అలాగే ఓ స్వచ్ఛమైన ప్రేమకథతో అది ముడిపడి ఉంది. ఈ చిత్రంలో నేను మహాలక్ష్మి అనే పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తాను. కాలేజీ చదివే తను రామ్ పోషించిన సాగర్ పాత్రతో ప్రేమలో పడుతుంది. దీనికన్నా ఈ ప్రేమకథ గురించి ఎక్కువ చెప్పలేను. నాకోసం ఎలాంటి కథలు, పాత్రలు రాసి పెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి పాత్రకు వందశాతం న్యాయం చేస్తూ విలక్షణ నటిగా పేరు తెచ్చుకోవాలని ఉంది. అనుష్క చేసిన 'అరుంధతి' లాంటి పాత్రలు చేయాలని ఉంది. నన్ను అందరూ తమ తెలుగమ్మాయిగా అభిమానిస్తున్నారు.

# అది ఆమె వ్యక్తిగత విషయం.. రష్మిక లవ్‌స్టోరీపై దీక్షిత్

రష్మిక, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. ఈ సినిమా తర్వాత దీక్షిత్ ప్రస్తుతం 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. దీనికోసం ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక ఎంగేజ్‌మెంట్ గురించి దీక్షిత్‌ను ఒక విలేకరి ప్రశ్నించారు. ఇతరుల వ్యక్తిగత విషయాలు పట్టించుకోనని చెప్పారు. "సహనటీనటుల వ్యక్తిగత జీవితం గురించి నేను పట్టించుకోను. వాళ్ల పర్సనల్ విషయాల గురించి ఎక్కడా మాట్లాడకపోవడం ఒకరినొకరు గౌరవించుకునే విధానం. రష్మిక వ్యక్తిగత జీవితంలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఆమె ప్రేమ, ఎంగేజ్‌మెంట్ గురించి నేనెప్పుడూ ఆమెతో చర్చించలేదు. ఎందుకంటే నాకు అలాంటి విషయాల్లో ఆసక్తి ఉండదు. మేం ఎప్పుడూ సినిమాల గురించి మాత్రమే మాట్లాడుకుంటాం" అని చెప్పారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ఇటీవల విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే రష్మికకు విజయ్‌దేవరకొండతో నిశ్చితార్థం అయినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.





# రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ అసత్యాలు చెప్పారు: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, నవంబర్ 21 (భారత శక్తి) : పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెప్పారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "మా



కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు.



## రూ.19.64 కోట్ల విలువైన
# హీరా గ్రూప్ ఆస్తులు వేలం

హైదరాబాద్, నవంబర్ 21 (భారత శక్తి) : హీరా గ్రూప్ ఎండీ నౌహీరా షేక్‌కు చెందిన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వేలం వేసింది. హీరా గ్రూప్ కంపెనీకి చెందిన రూ.19.64 కోట్ల విలువైన స్థిరాస్తి వేలం వేసింది. 36శాతం వడ్డీ పేరుతో అధిక లాభాల ఆశ జూపిన హీరా గ్రూప్.. గతంలో పెట్టుబడిదారుల నుంచి రూ.5,978 కోట్లు సేకరించింది. రూ.వేల కోట్లు వసూలు చేసి.. అసలు, వడ్డీ ఇవ్వకుండా మోసం చేసింది. ఈ క్రమంలోనే హీరా గ్రూప్‌నకు చెందిన రూ.428 కోట్ల విలువ చేసే ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఇప్పటివరకు రూ.93.63 కోట్ల విలువైన కంపెనీ ఆస్తుల్ని వేలం వేసింది. వేలం ద్వారా సేకరించిన మొత్తాన్ని హీరా గ్రూప్ బాధితులకు అందిస్తామని ఈడీ పేర్కొంది.

# నేపాల్ లింకులతో సైబర్ మోసాలు..
# దేశవ్యాప్తంగా కేసుల్లో నిందితుడైన బాషా సుల్తాన్ అరెస్ట్

హైదరాబాద్, నవంబర్ 21 (భారత శక్తి) : తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపట్టిన ఇంటర్ స్టేట్ ఆపరేషన్‌లో భాగంగా విదేశీ లింకులు కలిగిన సైబర్ మోసగాడు షేక్ బాషా సుల్తాన్‌ను అరెస్ట్ చేసినట్లు సైబర్ సెక్యూరిటీ డీజీ శిఖా గోయల్ శుక్రవారం ప్రకటించారు. నిజామాబాద్ సీసీసీఎస్‌లో నమోదైన ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసం కేసు ఆధారంగా దర్యాప్తు సాగించిన పోలీసులు, ఏపీలోని చిలకలూరిపేటలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వాట్సాప్ ద్వారా 'అన్యా శర్మ' పేరుతో పరిచయం చేసుకుని,



ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో రూ.7.75 లక్షలు మోసగించినట్లు విచారణలో బయటపడింది. అక్టోబర్ నెలలో ఐదు రాష్ట్రాల్లో అరెస్టైన 81 మంది నిందితులకు బాషా సుల్తాన్ సహకరించినట్లు కూడా విచారణలో తెలిసింది. దేశవ్యాప్తంగా 26 సైబర్ క్రైమ్ కేసుల్లో, రాష్ట్రంలో మూడు కేసుల్లో ఈ నిందితుడికి సంబంధం ఉన్నట్లు వెల్లడించారు. నేపాల్‌కు చెందిన రామేశ్వర్, రాజేష్ అనే ఇద్దరు వ్యక్తులతో కలిసి మనీలాండరింగ్‌కు పాల్పడ్డట్లు గుర్తించారు. వారిపై లుక్ అవుట్ సర్క్యులర్లు జారీ చేసినట్లు డీజీ వెల్లడించారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బృందం సైబర్ మోసాలను అణచివేయడానికి కొనసాగిస్తున్న చర్యల్లో ఈ అరెస్ట్ కీలకంగా మారింది.

# ఉత్సాహభరితంగా కొనసాగిన తెలంగాణ నార్త్ ఈస్ట్ స్పోర్ట్స్ ఫెస్టివల్

హైదరాబాద్, నవంబర్ 21 (భారత శక్తి) : తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన స్పోర్ట్స్ ఫెస్టివల్ ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది. గోపీచంద్ అకాడమీలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. తెలంగాణ వర్సెస్ నార్త్ ఈస్ట్ జట్ల మధ్య బాయ్స్, గర్ల్స్ విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ఈశాన్య రాష్ట్రాలు, తెలంగాణకు గ్రామీణ క్రీడలకు ఉన్న బలమైన నేపథ్యం, రెండు ప్రాంతాల క్రీడా సంస్కృతికి సామీప్యతను సూచిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, గోపీచంద్ అకాడమీ సిబ్బంది, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు. తదనంతరం గచ్చిబౌలి స్టేడియంలో నార్త్ ఈస్ట్-తెలంగాణ స్పోర్ట్స్ ఎంటర్ ప్రెన్యూర్స్,



క్రీడా జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. అదేవిధంగా ఈశాన్య రాష్ట్రాల అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీతల ఆధ్వర్యంలో ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, సెపక్ తక్రా, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడా విభాగాల్లో స్పెషల్ కోచింగ్ క్లినిక్స్ నిర్వహించారు. గచ్చిబౌలి మెయిన్ స్టేడియంలో జరిగిన ఫుట్‌బాల్ పోటీలలో, మహిళల విభాగంలో తెలంగాణ జట్టు 2-0 గోల్స్‌తో ఈశాన్య రాష్ట్రాల జట్టుపై విజయం సాధించింది. పురుషుల విభాగంలో ఈశాన్య రాష్ట్రాల జట్టు 2-0 తో తెలంగాణపై విజయం నమోదు చేసింది. ఈ పోటీలను ఇండియన్ ఫుట్‌బాల్ లెజెండ్ బైచుంగ్ బూటియా, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ప్రారంభించారు. విజేతలకు మిజోరం క్రీడాశాఖ మంత్రి లౌలింగ్ లోవా హమారా, క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి, ఈశాన్య రాష్ట్రాల అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు బహుమతులు అందజేశారు.

# హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్
## : మావోయిస్టు కేంద్ర కమిటీ



చర్ల, నవంబర్ 21 (భారత శక్తి) : ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పువ్వర్తి గ్రామానికి చెందిన మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్ అని మావోయిస్టు కేంద్ర కమిటీ ఆరోపించింది. ఈ మేరకు శుక్రవారం ఓ లేఖ విడుదల చేసింది. అనారోగ్య సమస్యలతో ఆస్పత్రికి వెళ్లిన మావోయిస్టులను పట్టుకొని ప్రభుత్వానికి సరెండర్ చేస్తామని చెప్పి.. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి కాల్చి చంపారని కేంద్ర కమిటీ ఆరోపించింది. ఈ నెల 23న దేశవ్యాప్తంగా నిరసన దినంగా పాటించాలని మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ పిలుపునిచ్చింది.

# తెలంగాణను గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడంలో
# ప్రతి ఒక్కరూ వాటా దారులు కావాలి

హైదరాబాద్, నవంబర్ 21 (భారత శక్తి) : తెలంగాణను గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడంలో ప్రతి ఒక్కరు వాట దారులు కావాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జేఎన్‌యూహెచ్‌లో శుక్రవారం జరిగిన డైమండ్ జూబ్లీ వేడుకలకు డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. జేఎన్‌టీయూహెచ్ ఒక జాతీయ ఆస్తి అని అన్నారు. జేఎన్‌టీయూహెచ్ లక్షలాది మంది ఇంజనీర్లను సమాజానికి అందించిన సాంకేతి విశ్వవిద్యాలయం అని అన్నారు. 1965లో నాగార్జున సాగర్‌లో ఇంజనీరింగ్ కళాశాలగా ప్రారంభమై 1972లో భారతదేశంలో మొట్టమొదటి సాంకేతి విశ్వవిద్యాలయంగా ప్రారంభించబడి నేడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధించుకుందని అన్నారు. విద్యా, నైపుణ్యం, ఉపాధి సాధనలలో బలమైన పునాదులు సాధించినప్పుడే తెలంగాణ భవిష్యత్తు వృద్ధి సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం గట్టిగా నమ్ముతు నిబద్ధతతో తెలంగాణ రైజింగ్ 2047 కు శ్రీకారం చుట్టిందని అన్నారు. తెలంగాణను గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడానికి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు వాటదారులు కావాలని, ఇందులో జేఎన్‌టీయూహెచ్ కీలక పాత్ర పోషించాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా సంస్కరణలు జరుగుతున్నాయని అన్నారు. నియామక పరీక్షల్లో



రాష్ట్రం విశ్వాసం, పారదర్శకత, గౌరవాన్ని పునరుద్ధరించిందని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయం ద్వారా సాంకేతిక విద్యను ఆధునీకరిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 65 ఐటిఐలు ఇప్పటికే అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయబడుతున్నాయని అన్నారు. విద్యా అనేది ఖర్చు కాదు, భవిష్యత్తు కోసం పెట్టుబడి అని ప్రతి ఒక్క విద్యార్థి నమ్ముతూ చదవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భూమి లీజు సమస్య పరిష్కారం, పన్ను మినహాయింపు, మౌలిక సదుపాయాల పునరుద్ధరణ కోసం 8 వందల కోట్ల బడ్జెట్ అవసరమంటూ జేఎన్‌టీయూహెచ్ నుంచి వచ్చిన చట్టబద్ధమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తామని అన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు కే. కేశవరావు మాట్లాడుతూ జేఎన్‌టీయూహెచ్ విద్యా రంగానికి ఆరు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలను అభినందించారు. జేఎన్‌టీయూహెచ్‌కు కీర్తి ప్రతిష్టలు తీసుకు రావడానికి పూర్వ విద్యార్థుల పాత్ర విశిష్టమైందని అన్నారు. అనంతరం డైమండ్ జూబ్లీ వేడుకల పైలాన్‌ను ప్రారంభించారు. అనంతరం వర్సిటి వీసీ ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధికి, జేఎన్‌టీయూహెచ్‌కు ప్రపంచ ఖ్యాతిని తీసుకురావడంలో పూర్వ విద్యార్థుల పాత్ర అమోఘమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ డాక్టర్ వి. బాలకిష్ట రెడ్డి, సాంకేతిక విద్యా కమిషనర్, ఐఏఎస్ కృష్ణ ఆదిత్య, తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, వర్సిటి రెక్టార్ డాక్టర్ కే. విజయ్ కుమార్ రెడ్డి, రెక్టార్ డాక్టర్ కే. వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఐబొమ్మ రవిపై 5 కేసులు నమోదు




హైదరాబాద్, నవంబర్ 21 (భారత శక్తి) : సినిమాల పైరసీ వ్యవహారంలో ఐబొమ్మ రవిపై పోలీసులు 5 కేసులు నమోదు చేశారు. పైరసీ సెల్ ఇచ్చిన ఫిర్యాదుతో ఒక కేసు నమోద చేయగా.. ప్రస్తుతం ఈ కేసులో అతడిని పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషనల్ వ్యవహారంలో కూడా ఇతడిపై కేసు నమోదైంది. సినీ దర్మకులు ఇచ్చిన ఫిర్యాదులపై కూడా కేసులు నమోదయ్యాయి. మరోవైపు ఐదు రోజుల కస్టడీలో భాగంగా రెండో రోజు ఐబొమ్మ రవిని సైబర్ క్రైమ్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. పైరసీ వ్యవహారంలో అతడికి ఎవరు సహకరించారు..? అతడి వెనక ఎవరెవరు ఉన్నారు..? లేదా ఒక్కడే ఈ వ్యవహారం నడిపాడా..? ఇలా పలు కోణాల్లో పోలీసులు విచారిస్తున్నారు. అతడికి సాంకేతిక సహకారం ఎవరు ఇచ్చారన్న విషయంపై కూడా లోతుగా ఆరా తీస్తున్నారు.

# స్పీకర్‌ను కలిసిన కడియం శ్రీహరి

హైదరాబాద్, నవంబర్ 21 (భారత శక్తి) : ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిశారు. ఈ నెల 23 లోపు పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని స్పీకర్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన కలిశారు. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచించారు. గత ఆగస్టులో ఫిర్యాదులొచ్చిన 10 మంది



ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. వారిలో దానం, కడియం మినహా మిగిలిన ఎనిమిది మంది తమ సమాధానాలను అఫిడవిట్ రూపంలో అసెంబ్లీ కార్యదర్శికి దాఖలు చేశారు.

# రెండు కార్లు ఢీ: ఇద్దరి మృతి.. నలుగురి పరిస్థితి విషమం!

చేవెళ్ల, నవంబర్ 21 (భారత శక్తి) : : రంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. బీజాపూర్ హైవేపై మొయినాబాద్ మండలం కనకమామిడి పరిధిలోని తాజ్ డ్రైవ్ ఇన్ సమీపంలో రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఈ ఘటనలో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాద తీవ్రతకు కార్లు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



# తేజస్ యుద్ధ విమానం క్రాష్... పైలట్ మృతి చెందినట్లు ప్రకటించిన ఐఏఎఫ్

దుబాయ్, నవంబర్ 21 : దుబాయ్ ఎయిర్ షోలో ప్రదర్శన ఇస్తుండగా భారత వాయుసేన (IAF)కు చెందిన తేజస్ యుద్ధ విమానం ప్రమాదానికి గురైందని, ఈ ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. పైలట్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, పైలట్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపింది. ప్రమాదానికి గల కారణాలను నిగ్గు తేల్చేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించినట్లు వెల్లడించింది. ప్రపంచంలోని అతిపెద్ద ఏవియేషన్ ప్రదర్శనలలో ఒకటైన దుబాయ్ ఎయిర్ షోలో ఏరియల్ డిస్‌ప్లే ఇస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. తేజస్ యుద్ధ విమానానికి సంబంధించి ఇది రెండో ప్రమాదం కావడం గమనార్హం. 2001లో తొలిసారి గాల్లోకి ఎగిరినప్పటి నుంచి సుమారు 23 ఏళ్ల చరిత్రలో మొదటి ప్రమాదం 2024 మార్చిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్ సమీపంలో




జరిగింది. అయితే ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు. తేజస్ 4.5వ తరం, అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో పనిచేయగల మల్టీరోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్. ఇది వైమానిక దాడులు, క్లోజ్ కంబాట్, భూమిపై దాడి వంటి పలు రకాల పాత్రలను సులభంగా నిర్వహించగలదు. ఈ దుర్ఘటనతో దుబాయ్ ఎయిర్ షోలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మల్లు భట్టివిక్రమార్కను కలిసిన
## గాయకుడు రాహుల్ సిప్లిగంజ్

హైదరాబాద్, నవంబర్ 21(భారత శక్తి) : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో వివాహం చేసుకోనున్న రాహుల్, ఈ నెల 27న జరగబోయే తన వివాహానికి ఉప ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాహుల్ సిప్లిగంజ్‌కు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు, మంత్రి సీతక్కను కలిసిన రాహుల్ సిప్లిగంజ్ తన వివాహానికి హాజరుకావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలిసి వివాహ పత్రికను అందజేసి ఆహ్వానించారు. రాహుల్ సిప్లిగంజ్, హరిణ్యారెడ్డిల నిశ్చితార్థం ఆగస్టులో జరిగిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్, నవంబర్ 21(భారత శక్తి) : తెలంగాణలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ బదిలీలలో భాగంగా పోలీసు శాఖలోని ప్రధాన విభాగాలకు కొత్త సారథులను నియమించింది. చౌహాన్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ (పర్సనల్) వంటి అత్యంత కీలకమైన బాధ్యతలను అప్పగించింది. మహేశ్వరం డీసీపీగా నారాయణరెడ్డి, ఏడీజీ (పర్సనల్) గా చౌహాన్, నాగర్ కర్నూలు ఎస్పీగా సంగ్రామ్ పాటిల్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మిశ్ర, భూపాలపల్లి ఎస్పీగా సంకేత్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీశ్, వనపర్తి ఎస్పీగా సునీత, నార్కోటిక్ ఎస్పీగా పద్మలను బదిలీ చేసింది. మల్కాజ్‌గిరి డీసీపీగా శ్రీధర్, సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ఖార్గే, టాస్క్‌ఫోర్స్ డీసీపీగా వైభవ్ గైక్వాడ్, సీఐడీ డీజీగా పరిమళ నూతన్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎం. చేతనలు నియమితులయ్యారు.



## హైదరాబాద్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు
## ఘన స్వాగతం పలికిన ప్రముఖులు..

* **కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తోపాటు,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతి ద్రౌపతి మురుముకు అథితి సత్కారం..**

హైదరాబాద్ (నవంబర్ 21: భారత శక్తి) : దేశ అత్యున్నత పదవిలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారు ఈరోజు రాష్ట్ర పర్యటనలో భాగంగా హైదరాబాద్ చేరుకున్నారు. ఆమె రాక సందర్భంగా బేగంపేట విమానాశ్రయం ప్రాంగణం పూలతో అలకరించబడింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరియు నగర మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, మరియు ఉన్నతాధికారులు ఆమెకు సాదర స్వాగతం పలికారు.మేయర్ గద్వాల్ విజయలక్ష్మి రాష్ట్రపతికి పుష్పగుచ్ఛం అందించి, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా మట్టి కళలతో ముస్తాబు చేసిన స్వాగత బహుమతిని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రపతి గారి పర్యటన తెలంగాణకు ఒక గౌరవవంతమైన సందర్భమని తెలిపారు.అనంతరం రాష్ట్రపతి గారు విమానాశ్రయం నుండి రాజ్ భవన్‌కు బయల్దేరి, రెండు రోజులపాటు హైదరాబాద్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆమె రాక సందర్భంగా నగరంలో భద్రతా ఏర్పాట్లు కఠినంగా అమలు చేయబడ్డాయి.రాష్ట్రపతి పర్యటనలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, మంత్రులు, మరియు వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొంటున్నారు. నగర ప్రజలలో రాష్ట్రపతి దర్శనానికి ఆసక్తి వ్యక్తమవుతోంది.

## సీఎం రేవంత్ రెడ్డికి
## నన్ను అరెస్ట్ చేసే ధైర్యం లేదు: కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 21 (భారత శక్తి) : సీఎం రేవంత్ రెడ్డికి తనను అరెస్ట్ చేసే ధైర్యం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వంపై, కాంగ్రెస్ నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈకార్ రేసు కేసులో ఏమీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. నేను ఏ తప్పూ చేయలేదు. అందుకే లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధంగా ఉన్నా" అని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరిని కాపాడేందుకే దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒకవేళ స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే ప్రభుత్వం పరువు పోతుందని, ఆ ముప్పు నుంచి తప్పించుకోవడానికే కాంగ్రెస్ ఈ రాజీనామా డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. ముందుగా ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ఉపఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయని, ఆ తర్వాతే ఉపఎన్నికలు జరుగుతాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తోందని ఆయన విమర్శించారు.

## అధికారులకు భారీ టార్గెట్ నిర్దేశించిన సీఎం చంద్రబాబు

అమరావతి, నవంబర్ 21 (భారత శక్తి) : రాష్ట్రంలో 'అందరికీ ఇళ్లు' (హౌసింగ్ ఫర్ ఆల్) హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. రానున్న మూడేళ్లలో 17 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించి, పేదలకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి 3 నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో టిడ్కో, గృహనిర్మాణ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఎన్నికల్లో ఇచ్చిన 'హౌసింగ్ ఫర్ ఆల్' హామీని నెరవేర్చే ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు చేయించాం. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసి 2029 జనవరి నాటికి పూర్తి చేయాలి. కూటమి ప్రభుత్వం మొత్తం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మిగిలిన 17 లక్షల ఇళ్లను వచ్చే మూడేళ్లలో పూర్తి చేయాలి. దీనిలో భాగంగా వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్ల సామూహిక గృహప్రవేశాలు జరగాలి" అని దిశానిర్దేశం చేశారు. ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని, త్వరలోనే టిడ్కో, గృహనిర్మాణ శాఖల సిబ్బందితోనూ సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు.

**ప్రజల సంతృప్తే ముఖ్యం**

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని సీఎం స్పష్టం చేశారు. "ప్రస్తుతం జరుగుతున్న లబ్ధిదారుల సర్వేను వేగంగా పూర్తి చేసి, అర్హుల జాబితాను గ్రామాల్లో ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. లబ్ధిదారులు స్థలం కావాలని కోరితే కేటాయించండి... సొంత స్థలం ఉన్నవారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ప్రతి వివరమూ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండాలి" అని చంద్రబాబు ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (PMAY 1.0) కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఇస్తున్న అదనపు సాయాన్ని ఇకపై ముస్లిం మైనార్టీలకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించారు. దీని ద్వారా 18 వేల మంది ముస్లిం మైనార్టీ లబ్ధిదారులకు అదనంగా రూ. 50 వేల చొప్పున సాయం అందుతుందని, దీనికి రూ. 90 కోట్లు అవసరమవుతాయని వివరించారు.

* **పెండింగ్ బిల్లులపై కేంద్రంతో సంప్రదింపులు**

గత ప్రభుత్వ కక్షసాధింపు చర్యల వల్ల 2014 19 మధ్య కాలంలో నిర్మించిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీమ్‌కు సంబంధించిన రూ. 920 కోట్ల బిల్లులు నిలిచిపోయాయని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. "గత ప్రభుత్వం ఏ విధంగా ఈ బిల్లులను అడ్డుకుందో కేంద్రానికి వివరించి, వాటిని తిరిగి రాబట్టేందుకు సంప్రదింపులు జరపండి. గతంలో నరేగా పనులకు సంబంధించి ఆగిపోయిన బిల్లులను కూడా ఇదే తరహాలో తిరిగి వచ్చేలా చేశాం. అదే పద్ధతిలో ఈ హౌసింగ్ బిల్లులను కూడా సాధించాలి" అని అధికారులను ఆదేశించారు. 2014..19 మధ్య 8 లక్షల ఇళ్లు, 201924 మధ్య 5.80 లక్షల ఇళ్లు నిర్మించినట్లు అధికారులు ఈ సమావేశంలో వివరించారు. ఈ సమీక్షలో గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో పాటు టిడ్కో, హౌసింగ్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పసిడి ధర కిందికి... ఒక్కరోజే రూ.1000కి పైగా పతనం

ఢిల్లీ, నవంబర్ 21 (భారత శక్తి) : బంగారం, వెండి ధరలు ఈరోజు భారీగా పతనమయ్యాయి. అమెరికాలో సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఉద్యోగాల గణాంకాలు అంచనాలను మించి బలంగా నమోదు కావడంతో ఫెడరల్ రిజర్వ్ సమీప భవిష్యత్తులో వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చనే అంచనాలు పెరిగాయి. ఈ పరిణామం పసిడి ధరలపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (MCX)లో డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర 10 గ్రాములకు రూ. 1,067 (0.87 శాతం) తగ్గి రూ. 1,21,697 వద్దకు చేరింది. అలాగే వెండి డిసెంబర్ కాంట్రాక్టులు కిలోకు రూ. 3,349 (2.17 శాతం) పతనమై రూ. 1,50,802 వద్ద ట్రేడ్ అయ్యాయి. ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ (IBJA) ప్రకారం 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు గురువారం నాటి రూ. 1,22,881 నుంచి రూ. 1,22,149కి దిగివచ్చింది. అమెరికాలో సెప్టెంబర్‌లో 50,000 కొత్త ఉద్యోగాలు వస్తాయని అంచనా వేయగా, దానికి రెట్టింపునకు పైగా 1,19,000 ఉద్యోగాలు పెరిగాయని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ విశ్లేషకుడు మానవ్ మోదీ తెలిపారు. ఇది అమెరికా కార్మిక మార్కెట్ పటిష్ఠంగా ఉందని సూచిస్తోందని, దీంతో ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశాలు సన్నగిల్లాయని వివరించారు. దీనికి తోడు డాలర్ ఇండెక్స్ 100 మార్కు పైన బలంగా ఉండటం కూడా బంగారం ధరల పతనానికి కారణమైంది. కాగా, ప్రస్తుత పరిస్థితుల్లో డిసెంబర్‌లో ఫెడ్ వడ్డీ రేట్ల కోతకు 30 నుంచి 40 శాతం మాత్రమే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## జీ20 సమ్మిట్‌పై మాటల యుద్ధం..
## దక్షిణాఫ్రికా ప్రకటనను ఖండించిన అమెరికా

అమెరికా, నవంబర్ 21 దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరగనున్న జీ20 సదస్సులో తాము పాల్గొంటున్నామంటూ వస్తున్న వార్తలను అమెరికా తీవ్రంగా ఖండించింది. ఈ సదస్సును బహిష్కరించాలన్న నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. సదస్సులో పాల్గొనేందుకు అమెరికా అంగీకరించిందని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా చేసిన ప్రకటన ఇరు దేశాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. గురువారం అధ్యక్షుడు రామఫోసా మాట్లాడుతూ.. జీ20 సదస్సులో పాల్గొనే విషయంలో ట్రంప్ ప్రభుత్వం మనసు మార్చుకుందని, ఇది చాలా సానుకూల పరిణామమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా ఇక్కడ ఉండటం అవసరమని ఆయన అన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలను వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తీవ్రంగా ఖండించారు. "దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ20 అధికారిక చర్చల్లో అమెరికా పాల్గొనడం లేదు" అని ఆమె స్పష్టం చేశారు. "దక్షిణాఫ్రికా అధ్యక్షుడు అమెరికా గురించి, మా అధ్యక్షుడి గురించి నోరు పారేసుకున్నట్లు గమనించాను. అలాంటి భాషను అధ్యక్షుడు గానీ, ఆయన బృందం గానీ సహించదు" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది జీ20 సదస్సుకు అమెరికా ఆతిథ్యం ఇవ్వనున్నందున, కేవలం బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మాత్రమే తమ రాయబారి హాజరవుతారని వైట్‌హౌస్ వివరించింది. దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి మైనారిటీ రైతులపై అక్కడి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ ప్రభుత్వం గత కొంతకాలంగా తీవ్ర విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సదస్సు బహిష్కరణ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వపరంగా బహిష్కరణ ఉన్నప్పటికీ, జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన బిజినెస్ 20 (బీ20) కార్యక్రమంలో అమెరికాకు చెందిన పలు వాణిజ్య సంస్థలు పాల్గొనడం గమనార్హం.

## పంచాయతీ ఎన్నికల్లో
## రిజర్వేషన్లపై కమిషన్ నివేదికను ఆమోదించిన కేబినెట్

హైదరాబాద్, నవంబర్ 21 (భారత శక్తి) : గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ల విధి విధానాలు ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ శనివారం జీవో ఇవ్వనుంది. రిజర్వేషన్లు 50శాతం మించకుండా కొత్త రిజర్వేషన్లను సిఫార్సు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ నిన్న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులను సర్క్యులేషన్ విధానంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. మంత్రుల వద్దకు ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలు తీసుకున్నారు. పంచాయతీలు, వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ రేపు పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయనుంది. జీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సర్పంచి పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. రాజకీయ



పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో మహిళలకు సీట్లు కేటాయించనున్నారు. రేపు, ఎల్లుండి జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయనుంది. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాయనుంది. ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని, పిటిషన్‌పై విచారణ ముగించాలని ఈనెల 24న హైకోర్టుకు ప్రభుత్వం, ఎస్ఈసీ తెలపనున్నాయి. హైకోర్టు అంగీకరిస్తే అదే రోజు లేదా మరుసటి రోజు షెడ్యూలు విడుదల చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది.

- జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్..
- ఎందుకు జీఏడీ శాఖను ఇతరులకు కేటాయించలేదు.. ?
- తానే స్వయంగా నిర్వహించడంలో మతలబు ఏదో ఉందంటున్న విశ్లేషకులు..
- అన్ని విషయాలకు, జీఏడీ అత్యంత కీలకమైన శాఖ..
- ఉద్యోగులకు సంబంధించి, ఫండ్స్ కు సంబంధించి నిర్ణయాధికారం జీఏడీదే..
- అందుకే ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహిస్తున్నారా..?
- ఒక సమర్థుడికి ఈ శాఖను కేటాయించాలని సూచిస్తున్న మేధావులు..
- ఇన్ని శాఖలను సీఎం ఒక్కరే నిర్వహించడం సాధ్యం కాదన్నది యదార్థం..
- ఎవరినీ నమ్మలేక కీలక శాఖలను తనవద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి..
- పరిపాలన సజావుగా సాగడానికి శాఖలను ఇతరులకు కేటాయించాలి..
- జీఏడీ శాఖ నిర్వహణపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న స్పెషల్ స్టోరీ..

# వెంటాడుతున్న వైఫల్యాలు..



**(స్పెషల్ కరస్పాండెంట్) :**
**హైదరాబాద్, నవంబర్ 21 (భారత శక్తి ) :**
2023 డిసెంబర్‌లో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రేవంత్ రెడ్డి తమ మంత్రి వర్గాన్ని విస్తరించారు.. ఇదే తరుణంలో ఆయన జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ, లా అండ్ ఆర్డర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ వంటి కీలకమైన, అత్యంత ముఖ్య శాఖలను స్వయంగా పర్యవేక్షించడానికి తన వద్దే ఉంచుకున్నారు..

స్వయంగా ముఖ్య శాఖలు కొనసాగిస్తున్నాడు.. ఎందుకంటే ఈ శాఖల్లో తగినంత నియంత్రణ కావాలని రేవంత్ భావిస్తున్నాడని అనేక వార్తలు వచ్చాయి.. విశ్లేషణలు కూడా వున్నాయి.. ఉదాహరణకు 2025 జూన్‌లో మూడు కొత్త మంత్రులకి శాఖలు కేటాయించినప్పుడు కూడా, ఆయన జీఏడీని మాత్రం తన వద్దే ఉంచుకున్నారు.. అయితే జీఏడీ లాంటి ప్రశాసన, సర్కారుకు సార్వత్రికలుగా కీలక శాఖను తన వద్దే వుంచుకోవడంతో ముఖ్యమైన నిర్ణయాలపై ప్రత్యక్ష నియంత్రణను చూపించవచ్చని రేవంత్ ఆశిస్తున్నాడని విశ్లేషకులు అంటున్నారు.. కాగా తన నిర్ణయాలను వేగవంతం చేయడానికి, రాజకీయ నిర్వహణ పరమైన నియంత్రణ పెంచడానికి ఈ శాఖను తన వద్దే వుంచుకున్నట్లు తెలుస్తోంది.. ముఖ్యమైన పోలీస్, సెక్యూరిటీ, కార్యదర్శి, బ్యూరోక్రాటిక్ అంశాలలో ప్రత్యక్ష ఆడిట్ ఉండాలని ఆయన భావిస్తున్నట్లు కథనాలు వెలువడ్డాయి.. దీంతో ఆయన ఇతర మంత్రి వర్గ సహచరులకు ముఖ్యమైన శాఖలు నా ఆధీనంతోనే నడుస్తాయన్న సంకేతాన్ని పంపినట్లు అవుతుందని చెప్పవచ్చు..

*** జీఏడీలో నెలకొని ఉన్న అవినీతిపరమైన అంశాలు :**

జీఏడీ ప్రత్యేకంగా అవినీతిపరమైన అన్ని ప్రత్యక్ష కేసులు లేవనని చెప్పలేము.. కానీ కొన్ని ప్రకటిత సమస్యలు కనిపిస్తున్నాయి:

ఒక వార్తా కథనం ప్రకారం తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డిపార్ట్మెంట్ ద్వారా 2014 నుండి సుమారు 660 విచారణ నివేదికలు ఈ శాఖ ద్వారా పంపబడ్డాయంటూ, వాటిలో యాక్షన్ టెక్న రిపోర్టులు చాలా తక్కువగా ఉన్నాయని తేలింది..

మరొక వార్తలో : అవినీతి విచారణ ఎదురైన అధికారుల పదోన్నతులు వుండకూడదంటూ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దీనిపై ప్రభుత్వం కోరడంతో, అధికారులపై అవినీతి విచారణలు జరిగినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకొనబడలేదన్న విమర్శలు భారీ ఎత్తున వచ్చాయి.. అలాగే ప్రజలకు సేవలందించే సమయంలో కొన్ని లోపాలు ఉన్నాయని స్పష్టంగా తెలిసింది.. అలాగే బ్యూరోక్రాట్స్ కమిషన్ సంబంధిత యాక్షన్ లేదని విమర్శలు ఉన్నాయి.. ఈ విధంగా, జీఏడీలో నియామకాలు, పోస్టింగ్‌లు, అడ్మినిస్ట్రేటివ్ ఆడిట్లు, ఏటీఆర్ లు సమయానికి రాకపోవడం, అధికారుల అవినీతిని అరికట్టడంలో విఫలం అయ్యిందనే విమర్శలు ఉన్నాయి..

కీలకమైన బాధ్యతలు కలిగిన పోస్టుల్లో కారుణ్య నియామకాలు, అధికారులకు అధికత్వం ఇవ్వడంతో లంచం చేతులు మారినట్లు, ఇలాంటి వ్యవహారాలు పెరిగాయన్నది ఒక విమర్శ.. నియామక సమాచారం లెక్కలకే కాకుండా ప్లేస్‌మెంట్, బదిలీలు : కావాల్సిన ప్రమాణాలు లేకుండా పోస్టింగ్ లు ఇవ్వడం లాంటివి జరిగాయి.. ఇక విచారణలు జరుగుతున్న సమయంలో కూడా ఏటీఆర్ లు సమయానికి అందకపోవడం, అనామకంగా వాయిదా పడడం. లాంటివి జరిగాయి..అలాగే విద్యుత్, పరీక్షల ఫలితాలు, ప్రమోషన్‌ని వేగవంతంగా చేయడం కోసం మరిన్ని అవినీతి వ్యవహారాలు సంఘటనలు జరిగాయని విమర్శలు ఉన్నాయి.. ప్రభుత్వంలో అన్ని శాఖలు నా చేతుల్లోనే ఉండాలి.. అనే భావనతో ముఖ్యమంత్రి ఉండటం వలన.. నియంత్రణ అధికమవుతూ ఎన్నెన్నో సమస్యలు



ఎదురయ్యే ప్రమాదం ఏర్పడుతుంది..

*** నివారణ మార్గాలు :**

జీఏడీలో అవినీతి తీవ్రతను తగ్గించేందుకు కొన్ని మార్గాలు అనుసరించవచ్చు.. ప్రమాణబద్ధమైన నియామక విధానం.. పోస్టింగ్, బదిలీలపైన స్పష్టమైన క్రమబద్ధత ఉండాలి. కాంట్రాక్ట్, నియామకాలు స్పష్టంగా ఉండాలి..అలాగే ప్రమాణాలు ఉల్లంఘించిన వాళ్ళపై కఠిన చర్యలు ఉండాలి.. విచారణలు వేగవంతం చేయగలగాలి.. ఏటీఆర్ లు సమయానికి ఇవ్వడం.. సంబంధిత సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం.. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు బహిర్గతం చేయడం.. ప్రజా హితపోర్టల్ /ఫిర్యాదుల మెకానిజం పర్ఫెక్ట్ గా నిర్వహించడం.. ప్రజలు నేరుగా ఫిర్యాదుల పంపిణీ చేయగలగాలి.. ఫిర్యాదులపై అధికారుల స్పందన తక్షణమే ఉండాలి..స్వతంత్ర ఆడిట్ అండ్ మానిటరింగ్ ఉండాలి.. శాఖల్లో నిర్వహించిన కీలక చర్యలపై స్వతంత్ర ఆడిట్ జరగాలి.

మానిటరింగ్ ఫలితాలు పబ్లిక్‌గా ఉండాలి.. అవినీతి బాధితులు, అలాగే ప్రమోషనల్ పోస్టింగ్ ఉన్న అధికారులపై చర్యలు వేగంగా తీసుకోవాలి. పారదర్శకత పెరగాలి.. జిల్లా/మండల స్థాయిలో "పబ్లిక్ రివ్యూ" సమావేశాలు నిర్వహించాలి.

సేవలపై నమోదైన ఫిర్యాదుల సంఖ్య, పరిష్కారాల సంఖ్య తదితర వివరాలు వెల్లడించాలి... అప్పుడే జీఏడీ ప్రక్షాళన జరుగుతుంది.. అలాగే ఇలాంటి కీలక శాఖలను సమర్థులైన వారికి అప్పగించాలని " ఫోరం ఫార్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచిస్తోంది..



## కనకపు మోత మోగించిన నిఖత్ పంచ్

*** చెలరేగిన తెలంగాణ బిడ్డ నిఖత్ జరీన్**

నోయిడా, నవంబర్ 21 (భారత శక్తి): వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్ 2025 లో మాజీ ప్రపంచ ఛాంపియన్ తెలంగాణ బిడ్డ నిఖత్ జరీన్ (51కేజీలు) అంచనాలను అందుకుంటూ ఫైనల్లో చేరింది. ఫైనల్ పోరులో నిఖత్ 50తో గ్యూ యి యువాన్ (చైనీస్ తైపి)పై విజయం సాధించింది. వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్ లో ఓవరాల్ గా 9 స్వర్ణాలు దేశం ఖాతాలో చేరగా ఇందులో 7 బంగారు పతకాలను మహిళా బాక్సర్లు గెలుచుకోవడం విశేషం.గురువారం జరిగిన ఫైనల్ పోటీల్లో నెగ్గి మహిళల విభాగంలో నిఖత్ జరీన్, జైస్మిన్ లంబోరియా, మీనాక్షి హుడా, ప్రీతి పవార్, పర్వీన్ హుడా, అరుంధతి చౌదరి, నుపుర్ షెరాన్, స్వర్ణ పతకాలు సాధించగా, పురుషుల విభాగంలో సచిన్ సివాచ్, హితేష్ గులియా కనకపు మోత మోగించారు.

**సరూర్ నగర్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథ దేవాలయంలో అమావాస్య సందర్భంగా అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని పేదవారికి భోజనాలు వడ్డిస్తున్న సరూర్ నగర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ భువనగిరి శ్రీనివాస్ రావు, దేవాలయ ఫౌండర్స్ బేర బాలకిషన్, ఆకుల అరవింద్ కుమార్...**

**ఎల్బీనగర్, నవంబర్ 21 (భారత శక్తి ):**



## కొండాపూర్‌లో...
## రూ. 700ల కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

*** 4 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్**

హైదరాబాద్, నవంబర్ 21(భారత శక్తి): రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ లో బడాబాబుల ఆగడాలకు హైడ్రా చెక్ పెట్టింది. పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలకు బై నంబర్లు వేసి కొట్టేయాలని చేసే ప్రయత్నాలను హైడ్రా అడ్డుకుంది. దాదాపు 4 ఎకరాల మేర పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని కాపాడి.. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. పార్కు స్థలాలుగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు పెట్టింది.ఈ ప్రాంతంలో ఎకరం రూ. 200ల కోట్లు వరకూ ధర పలుకుతోంది. ఇలా కాపాడిన భూమి విలువ దాదాపు 700ల కోట్ల వరకు ఉంటుందని అంచనా. కొండాపూర్ విలేజ్‌లో 57.20 ఎకరాల విస్తీర్ణంలో 627 ప్లాట్లతో శ్రీ వేంకటేశ్వర హెచ్ఏఎల్ కాలనీని 1980 దశకంలో ఏర్పాటు చేశారు.1.20 ఎకరాల చొప్పున 2 పార్కులు, 2 ఎకరాల పరిధిలో మరో పార్కుతో పాటు.. 1000 గజాల




మేర ప్రజావసరాలకు స్థలాలను కేటాయించారు.ఇప్పుడివే స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి. పార్కులను బై నంబర్ల ద్వారా ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. ఇదే విషయమై దశాబ్దాలుగా పోరాడుతున్న శ్రీ వేంకటేశ్వర హెచ్ఏఎల్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాను ఆశ్రయించారు.హైడ్రా ప్రజావాణిలో సంబంధిత పత్రాలతో ఫిర్యాదు చేశారు.

*** హైకోర్టు ఆదేశాల ప్రకారం..**

ప్రజావాణి ఫిర్యాదును హైడ్రా అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పార్కులు ప్లాట్లుగా మారినట్టు క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా అధికారులు గుర్తించారు. అబ్బినేని అనసూయతో పాటు ఇతరుల దగ్గర నుంచి వైబీకే రావు జీపీఏ కుదుర్చుకుని 1980 దశకంలో లే ఔట్ వేశారు.ఆ లే ఔట్ ప్రకారం ప్లాట్లు కొన్నవారు ఆయా ప్లాట్లను, నిర్మించిన భవనాలను ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ కూడా చేసుకున్నారు. 1.20 ఎకరాల మేర ఉండాల్సిన పార్కును 3 భాగాలుగా విడదీసి 11 ప్లాట్లు చేసి అమ్మేసినట్టు నిర్ధారణ అయ్యింది. మరో రెండు పార్కులను కూడా అలాగే బై నంబర్లతో పలువురికి అమ్మేశారు. ఇక్కడ లావాదేవీలు నిర్వహించిన వారికి ఎన్ఆర్ఐ లే ముడిసరుకుగా మారారని అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా అధికారులకు తెలిపారు. ఇక వీళ్ల దగ్గర నుంచి సింహా డెవలపర్స్, వాసవి నిర్మాణ సంస్థతో పాటు మరో ఇద్దరు ముగ్గురు కొని బౌన్సర్లను పెట్టి.. పార్కులవైపు వెళ్లడం కాదు కదా.. చూడడానికి కూడా అవకాశం లేకుండా చేశారని.. క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా అధికారుల ముందు అక్కడ నివాసం ఉన్న వారు వాపోయారు. రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టును కూడా ఆశ్రయించారు. పార్కులతో పాటు ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడాలని హైకోర్టు కూడా సూచించింది. హైడ్రాను ఈ దిశగా మార్గదర్శనం చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం పార్కుల చుట్టూ ఫెన్సింగ్ వేసి, బోర్డులను హైడ్రా ఏర్పాటు చేసింది. దీంతో అక్కడి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన వెంటనే హైడ్రా స్పందించి పార్కులను కాపాడిందంటూ ధన్యవాదాలు తెలిపారు.

## చైతన్యపురి పరిధి మార్గదర్శి కాలనీలో విషాదం

ఎల్బీనగర్, నవంబర్ 21(భారత శక్తి): చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న ఓ దంపతుల ఆత్మహత్యాయత్నం కలకలం రేపుతోంది.రోజూ మాదిరిగానే వాకింగ్ వెళ్లే అలవాటులో శుక్రవారం ఉదయం నడకకు వెళ్లిన మార్గదర్శి కాలనీకి చెందిన దంపతులు జీ.మల్లేశ్ (45), జీ.సంతోషి (37) గల్లంతయ్యారని వారి కుమారుడు గద్దమీది శివ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఉదయం 05:30 గంటలకు నడకకు వెళ్లిన దంపతులు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఎంతకీ ఇంటికి తిరిగి రాకపోవడంతో తన తండ్రికి 7:45 కి ఫోన్‌కు కాల్ చేయగా స్పందించలేదు. తన తండ్రి మొబైల్ నంబర్ నుండి 07:46 గంటలకు వాట్సాప్‌లో ఒక వాయిస్ మెసేజ్ మాత్రం రావడం జరిగింది...అందులో తన పేరుపై అమ్మ పేరుపై ఎస్బీఐ బ్యాంక్ నుండి 20 లక్షలు చొప్పున మొత్తం 40 లక్షలు వస్తాయని తెలిపాడని కుమారుడు వెల్లడించాడు. ఆ తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ అవ్వడం జరిగింది. ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేసిన చైతన్యపురి పోలీసులు గాలింపు నిర్వహించారు. ఈ క్రమంలో తట్టి అన్నారం, బండ్లగూడ ప్రాంతంలోని నిర్మానుశప్రదేశంలో దంపతులు పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసినట్లు గుర్తించారు.అక్కడికి అంబులెన్స్ చేరుకునే సరికి జి.సంతోషి అక్కడికక్కడే మృతిచెందగా, భర్త జీ మల్లేశ్ విషమస్థితిలో ఉండటంతో వెంటనే ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు తరలించారు.పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.